నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
18 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





7 లో...

## కమనీయం శ్రీ సీతారాముల కల్యాణం

సాయిబాబా మందిరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన శిద్ధా రాఘవరావు దంపతులు

రామనామ జపంతో మార్మోగిన కల్యాణ వేదిక

# ప్రలోభాలకు 'సిద్ధం'

జిల్లా వ్యాప్తంగా భారీగా మద్యాన్ని డంప్ చేస్తున్న అధికార పార్టీ

వైకాపా నేతలకు తొత్తులుగా మద్యం విక్రయదారులు

ముండ్లమూరు వైకాపా నాయకుడి ఇంట్లో భారీగా మద్యం స్వాధీనం

251 కేసులు మద్యం స్వాధీనం చేసుకున్న జె.డి టీం

అధికార పార్టీ నాయకులకే మద్యం అందజేస్తున్న సిబ్బంది

కేసుకు అదనంగా వెయ్యి చొప్పున అక్రమ విక్రయం

కొరవడిన సెబ్, ఎన్నికల అధికారులు పర్యవేక్షణ

లక్ష్మీనగర్‌లో పట్టుబడిన మద్యం విలువ రూ.25 లక్షల పైమాటే

ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో అక్రమ మద్యాన్ని సిద్ధం చేసిన వైకాపా

**ముండ్లమూరు, మేజర్‌న్యూస్**

ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు అంతు లేకుండా పోయింది. ఎన్నికలకు మరికొన్ని రోజులు ఉండటంతో ఎక్కడికక్కడ అక్రమంగా మద్యాన్ని అధికార పార్టీ డంప్ చేసింది. పర్యవేక్షించాల్సిన సెబ్ అధికారులు మిన్నకుండిపోయారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండే మద్యం దుకాణాల నుంచి సిబ్బంది సహకారంతో గుంపగుత్తగా మద్యం తరలిపోతున్నా అడ్డుకునే పరిస్థితులు కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఇదే విధంగా మద్యం విక్రయించే సిబ్బంది అధికార పార్టీకి తొత్తుగా మారడంతో అక్రమంగా నిల్వలు పేర్చుకుంటున్నారు. ఇందుకు నిదర్శనం ముండ్లమూరు మండలంలోని లక్ష్మీనగర్‌లో వైకాపా నాయకుడి ఇంట్లో పట్టుబడిన అక్రమ మద్యం నిల్వలు బహిర్గతం చేస్తున్నాయి. ముండ్లమూరు మండలం మిగతా 3లో

# బీసీల సంక్షేమమే కూటమి అ'జెండా'

**తెలుగుదేశం ద్వారానే బీసీలకు రాజకీయ చైతన్యం - బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం కృషి**

**జగన్ రెడ్డి పాలనలో బీసీలు అధోగతి - ముప్పవరంలో జయహో బీసీ సదస్సులో గొట్టిపాటి రవికుమార్**

పంగులూరు, మేజర్‌న్యూస్: బీసీల సంక్షేమమే టిడిపి బిజెపి జనసేన కూటమి అజెండాని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరం పార్టీ కార్యాలయ ఆవరణలో మంగళవారం రాత్రి జరిగిన జయహో బీసీ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ సభనుద్దేశించి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సమగ్రాభివృద్ధి, పూర్తిస్థాయి సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీల సంక్షేమమే టిడిపి-జనసేన-బిజెపి అ 'జెండా' ధ్యేయమన్నారు. కూటమి అధికారంలోకి



రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం,పెన్షన్‌ను నెలకు రూ.4 వేలకు పెంచుతామని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో 300 మందికి పైగా బీసీలను క్రూరంగా హత్యకు గురయ్యారని, బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుండి రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తామని తెలిపారు. సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులు కాపాడుతామని, బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని మిగతా 3లో



12 లో...

## అట్టహాసంగా షేక్ రియాజ్ జన్మదిన వేడుకలు

జనసేన, టిడిపి కార్యాలయంలో సంబరాలు

దామచర్ల దంపతుల సమక్షంలో కేక్ కటింగ్, అన్నదానం ప్రారంభం

ఒంగోలులో పలు చోట్ల సేవా కార్యక్రమాలు

రియాజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన దామచర్ల, టిడిపి, బిజెపి, జనసేన నేతలు



3 లో...

## నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ

ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు స్వీకరణ: కలెక్టర్

# డాక్టర్ లక్ష్మికి పట్టం కడుతున్న దర్శి ప్రజలు

**భారీగా కొనసాగుతున్న చేరికల పర్వం - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి జన నీరజనాలు**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ప్రజలు ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి నీరజనాలు పలుకుతున్నారు. ప్రతి గ్రామంలో గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో వైకాపా నుంచి టిడిపిలోకి భారీగా చేరుతున్నారు. ముండ్లమూరు మండలం మారెళ్ల, గంగన్నపాలెం గ్రామాలకు చెందిన 20



కుటుంబాలు సుంకర రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో చేరారు. దొనకొండ పంచాయతీలోని ఓబ్బాపురం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు నాగుల పాటి శివకోటేశ్వరరావు, బి.సి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు కుందురు లక్ష్మణ్, కొమ్మతోటి సుబ్బారావు మిగతా 3లో

## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: డాక్టర్ సర్వేపల్లి 30 వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యం లో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిఓబాబు మాట్లాడుతూ భారతీయ తత్వశాస్త్ర విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. రాష్ట్రపతి పీఠాన్ని అధిష్టించి, భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారు ఆయన. ఆయన రచించిన గ్రంథాలు అజరామరమైనవి. భారతరత్న పురస్కారాన్ని అందుకొని, ఉపాధ్యాయులకు ఎనలేని ఖ్యాతిని ఆర్జించి పెట్టారు. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి, అత్యున్నత స్థానానికి చేరుకోవడంలో ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనది. యునెస్కో అధ్యక్షుడిగా పని చేసి, దేశ ఖ్యాతిని దశదిశలా చాటారు. బాపట్ల వ్యక్తికి తన కుమార్తెను ఇచ్చి వివాహం జరిపించి, బాపట్ల వియ్యంకుడిగా, మనకు కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబు,ఉపాద్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, న్యాయవాదులు జెమ్రుద్ బాషా,భాస్కరరావు, హనుమంజి,సుబ్బారావు, లక్ష్మి పాల్గొన్నారు.

## బాపట్ల ఉమ్మడి అభ్యర్థి ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: శ్రీ రామనవమి సందర్భంగా బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల భావనారాయణ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు, అనంతరం బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారాముల ఆలయంలో జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం శ్రీసీతారాముల కళ్యాణంను అత్యంత భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించారు.వైష్ణవ దేవాలయాల వద్ద,శ్రీరామ మందిరముల వద్ద ప్రత్యేక పందిళ్లు ఏర్పాటు చేసి శ్రీ సీతారాముల విగ్రహాలను ప్రతిష్టించి,నూతన వస్త్రాలతో అలంకరించి,పలువురు దంపతులు పూజలు నిర్వహించారు.వేద పండితుల సూచనల మేర శాస్త్రోక్తంగా నవమి వేడుకలు నిర్వహించారు.స్థానిక కాపు సంఘం రామ మందిరం వద్ద జవ్వాది కోటేశ్వరరావు-కోటేశ్వరమ్మ దంపతులు పూజలో పాల్గొన్నారు. మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ పూజలు జరిపించారు.ఈ కార్యక్రమాలను కుంచే శంకరరావు, జొన్నకూటి వెంకటేశ్వరరావు, జవ్వాది రత్తయ్య,దాసరి నాంచారయ్య,పురం శ్రీనివాసరావు (శీను) తదితరులు పర్యవేక్షించారు. అదేవిధంగా గ్రామంలోని సంకటి వారి వీధిలో,ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో, తౌడు బజారులోని రామమందిరం వద్ద,యాదవుల రామమందిరం వద్ద,రజక రామ మందిరం వద్ద,గౌడ సంఘం రామమందిరం వద్ద,వడ్డెర్ల రామ మందిరం వద్ద శ్రీసీతారాముల కళ్యాణాలు నిర్వహించారు.

# టీడీపీ బానిసల కర్మాగారం: వైసీపీ ఇన్ఛార్జి అశోక్ బాబు



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అంటే బానిసల కర్మాగారం అన్న విషయం అన్ని పేద వర్గాలు తెలుసుకున్నాయని వేమూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు తెలిపారు.అమృతలూరు మండలం ఇంటూరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ,కరపత్రాలు పంపిణీ చేసి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మీరందరూ నాకు మద్దతుగా నిలిచి,ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అమలు కోసం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా వాలంటీర్ వ్యవస్థ పని చేస్తుందన్నారు.వాలంటీర్లు అర్హత ఉన్న ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్లి నివేసినా స్థలాలు లేని వారికి నివేశన స్థలాలు వచ్చేలా చేయడం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడం,పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిస్వార్థమైన సంక్షేమ పాలన ద్వారా ప్రజలకు చేరువయ్యారని తెలిపారు.జగన్మోహన్ రెడ్డిది రాక్షస పాలన అని ప్రచారం చేస్తున్న టిడిపి గత పాలనలో చేసిన అన్యాయాలను ప్రజలకు వివరించారు.ఎన్నికల దగ్గర పడుతున్న క్రమంలో ప్రజలంతా ఏకమై జగన్మోహన్ రెడ్డి కి మద్దతుగా నిలవాలని కోరారు.ఉదయం నుండి రాత్రి వరకు ఇంటూరు గ్రామంలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అశోక్ బాబుకు హారతులిచ్చి దీవించారు.డిజె సౌండ్ లు, తీన్మార్,కనకతప్పెట్లతో ఇంటింటా ప్రచారం జోరుగా సాగింది.కార్యక్రమంలో సర్పంచ్ మద్దు జీవమణి, ఎంపీపీ రాపర్ల నరేంద్ర కుమార్,జడ్పిటిసి మూల్పూరు లావణ్య సాగర్, అమృతలూరు,మోపర్రు సర్పంచులు, డి.రాము,కొండపల్లి కిరణ్ బాబు,వైస్ ఎంపీపీలు, కూచిపూడి శ్రీనివాసరావు,దేవరకొండ సత్యవతి -శ్రీనివాసరావు,ఇంటూరు పి. ఎస్.సి.ఎస్ పర్సన్చార్జ్ కాజా శంకర రెడ్డి,మండల జెసిఎస్ కన్వీనర్ బట్టు మోషే, వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి, వీరభద్రుని శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీలు కోలాటపు ఆనందకుమారి,తమ్మా వెంకటరెడ్డి,వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్,యలవర్తి సురేష్,మోదుకూరు హరిబాబు, బొలిమేర రాజు,గుమ్మడి రవిరాజు,మండవ శ్రీరామ్మూర్తి,పాటిబండ్ల సీతారామయ్య,అమర్తలూరి వెంకయ్య, బర్మా ప్రవీణ్ కుమార్,కొండమూరి భాస్కరరావు,గాదె శివరామకృష్ణారెడ్డి,దండు కృష్ణారెడ్డి, భీమవరపు సురేష్ రెడ్డి,అవుతు ముత్తారెడ్డి, మేకా హరి ప్రసాద్,నూతక్కి బసవ శంకరరావు,అమెరే ఎహెస్కెల్ బాబు, గర్నెపూడి అజయ్ కుమార్,కట్టుపల్లి ప్రభాకర రావు,కూచిపూడి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో బీసీలపై దౌర్జన్యాలు: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వైసిపి అధి కారం చేపట్టిన తర్వాత బీసీలపై దౌర్జన్యాలు పెరిగాయని రాష్ట్ర బీసీ సెల్ ఉపా ధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. మంగ ళవారం చెరుకుపల్లి లో జయహెూ బిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ హయాంలోని బీసీ వర్గాలకు సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపేట వేసిందన్నారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో 300 మంది బీసీలను హత్య చేశారు. నా బీసీలు అని సభల్లో చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డికి బీసీలు అంటే చాలా చిన్నచూపు బీసీలను రాజకీయంగా ఓట్లు కోసం వాడుతున్నారు తప్ప బీసీల అభివృద్ధికి సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి చేసింది ఏమి లేదు. బీసీల రక్షణ కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తుంది. బీసీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించి వారి అభివృద్ధికి పాటుపడుతుంది అని ఆయన తెలిపారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి వర్గాల్లో వారికి 50 ఏళ్లకే 4 వేలు పెన్షన్ అందిస్తాం, ఆదరణ పథకం ద్వారా చేతి వృత్తిదారులకు పనిముట్లు అందిస్తాం బీసీలకు న్యాయం జరగాలంటే తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావాలి కావున బీసీలు వర్గాలకు చెందిన వారు సైకిల్ గుర్తుకి ఓటు వేసి చంద్ర బాబును ముఖ్యమంత్రి గా చేసుకొని బీసీల అభివృద్ధికి నాంది పలకాలని ఆయన పిలుపునిచ్చారు. బిసి నాయకుడు రేపల్లె శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ ను నియోజకవర్గం లోని బీసీలందరూ ఏకతాటిపై కొచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆయనకు అఖండ మెజార్టీ తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల నరేంద్ర, ఓరుగంటూ శివ నాగేం ద్రం, పెనుమర్తి రత్తయ్య, విన్న కుంటి రామారావు, నాగుల రామకృష్ణ, కాటూరి శ్రీహరి, లచ్చి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పూల బుట్టలు ఇచ్చిన విహెచ్పి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్ట ణం లోని భావన్నారాయణ స్వామి గుడి ఎదురు శ్రీరామ ఉత్సవ పందిరిలో శ్రీ సీతా రాముల కళ్యాణం అనంతరం విశ్వ హిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బంద్రెడ్డి రజని మహిళలకు పండు తాంబూలం తో పాటు హనుమాన్ చాలీసా పుస్తకాలు పూల బుట్టలు వితరణ చేశారు. కొట్ర రామకృష్ణ , సూరిబాబాబు, అంగాలకుదురు నటరాజన్, శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాపాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు



రేపల్లె, మేజర్‌న్యూస్: వేసవి తాపాన్ని తీర్చి ప్రజలకు తాగు నీరు అందించేందుకు చలివేంద్రాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని తాసిల్దార్ రవీంద్ర బాబు అన్నారు. తాలూకా కార్యాలయ ప్రాంగణంలో పూర్ణ కలర్ జిరాక్స్ మిత్ర మండలి సభ్యులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భ ంగా తాసిల్దార్ రవీంద్ర మాట్లాడుతూ వేసవిలో వివిధ పనులపై తాలూకా ప్రాంగణానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం తాగునీటిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పూర్ణను స్పూర్తిగా తీసుకొని మరికొందరు వివిధ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేకరి లు ప్రసాద్,ఆళ్ళ వెంకటేశ్వరరావు, రవీంద్ర మాస్టారు, వినోద్, జీవన్, కుటుంబరావు, రమేష్ మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## శృంగార పురం రామాలయంలో సీతారాములు కళ్యాణం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శృంగా రపురం శ్రీశ్రీశ్రీ అభయ కోదండ రామాలయంలో సీతారా ముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆల య పూజారి చంద్రశ్రీ మణికంఠ, చెరుకుపల్లి వెంకటేశ్వర శాస్త్రి ఆధ్వ ర్యంలో దంపతులు నల్లూరి రాంబాబు ధర్మవతి తిరుపతి లక్ష్మి, సాంబ ధర్మపత్ని ఉదయలక్ష్మి, నర్రెడ్ల హరిబాబు ధర్మపత్ని ఫణి విద్యా గాయత్రి, నూనె శ్రీనివాసరావు కృష్ణకుమారి, తిరువాయిపాటి బాబ్జి పద్మా వతి, మాణిక్ నేతల వెంకట్రామారావు లక్ష్మీనరస మ్మ, బోనిగ గణపతి రావు పండరీబాయి, ఆదెళ్ల విజయ్ కుమార్ శిరీష దంపతులు స్వామివారి కళ్యాణం చేశారు. స్వామివార్లకు వెండి యజ్ఞోపవితం అమ్మవారికి బంగారు మంగళసూత్రములు వెండి మెట్లు సమర్పించారు బొమ్మి శెట్టి హరినాధ మురళి ధర్మపత్ని రుక్మిణి.20.04. 24 అన్న సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉర్దూ విద్యార్థులు పరీక్షలో విజయకేతనం



రేపల్లె, మేజర్‌న్యూస్: 2024 మార్చ్ లో జరిగిన సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో వివిధ కళాశాలలో ఉర్దూ చదువుతున్న 10 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 100కు 99 మార్కులు సాధించిన సందర్భంగా అభినందన కార్యక్రమం స్థానిక సాయి డిగ్రీ కళాశాల నందు బుధవారం జరిగింది అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ లో సెకండ్ లాంగ్వేజ్ తీసుకొని చదువుతూ ఉర్దూలో ప్రతిభ చాటి స్టేట్ ఫస్ట్ వచ్చిన 10 మంది విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. 100కు 99 మార్కులు పొందిన జే.ఎల్ .బి కాలేజీకు చెందిన షేక్ సానియా, ఎండి దిల్ నాజ్, షేక్ బాజీమా, షేక్ కరిష్మా, షేక్ రేష్మ ,షేక్ నజ్మా, హాజర ,షేక్ కరిష్మా ముస్తక్, షేక్ ముజీ బున్నిసా, విశాఖ కాలేజీ కు చెందిన ఆదిలా, హమీదా, ఆయేషా, షేక్ ఇర్ఫాన్, లను అభినందించారు. గత 15 సంవత్సరాలుగా వివిధ కళాశాలలో ఉర్దూ అధ్యాపకునిగా పనిచేస్తున్న సయ్యద్ అక్బర్ ను ప్రత్యేకంగా అభినందించారు సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ తీసుకొని ప్రోత్సహిస్తున అంకితభావంతో పనిచేస్తు ఉర్దూ ఉపాధ్యాయుడును విద్యార్థిని తల్లిదండ్రులు అధ్యాపకులు అహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ పలు విద్యాసంస్థల అధ్యాపకులు అక్బర్ ను ప్రత్యేకంగా విధించారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమైక్య రేపల్లె తాలూకా ప్రధాన కార్యదర్శి రాచాబత్తుని శ్రీనివాసరావు, ఉర్దూ ఉపాధ్యాయుడు అక్బర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఉర్దూ భాష అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా అతిథులు ఉద్బోధించారు

# భారీగా మద్యం నిల్వలు స్వాధీనం





## 14 మందిపై కేసులు నమోదు
## అడ్డంగా దొరికిన ఇంటి దొంగలు
## ఏ1గా బూచేపల్లి అనుచరుడు
## ఓటర్లను ప్రలోభపెడితే చర్యలు: ఎస్పీ

దర్శి, మేజర్‌న్యూస్: ఇంటి దొంగలే అక్రమంగా అధికార పార్టీ నాయకులకు మద్యం సరఫరా చేశారని పోలీసులు గుర్తుంచారు. గతంలో లాక్‌డౌన్ సమయంలో మద్యం దుకాణాలను మూసివేశారు. కరోనా తర్వాత తెరుచుకున్నాయి. అద్దంకిలోని ఒక దుకాణంలో నిల్వ ఉంచిన మద్యం లేకపోవడంతో ఎలుకలు తాగాయని సిబ్బంది అధికారులకు తెలిపారు. అదే విధంగా సెబ్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా సిబ్బంది చేతివాటం ప్రదర్శించారు. ముండ్లమూరు మండలం ఊళ్ళగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మినగర్‌లో భారీగా మద్యం జె.డి టీం స్వాధీనం చేసుకుంది. దీనిపై జిల్లా ఎస్పీ సునీల్ సుమిత్ దర్శిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా ఈ విధంగా మద్యం నిల్వ చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. రేపటి నామినేషన్లు గురుంచి దర్శికి వచ్చానాని, ముండ్లమూరు మండలంలో జె.డి టీం వంశీ, రవికుమార్ ఎ.ఎస్.పి నాగేశ్వరావు పెద్ద ఎత్తున మద్యం స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ చేస్తున్నామని తెలిపారు. 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు.

**ఏ1గా బూచేపల్లి అనుచరుడు**

నిల్వ ఉంచిన మద్యం కేసులను బుధవారం సెబ్, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో బూచేపల్లి అనుచరుడు యం.రమణరెడ్డి ప్రధాన నిందితుడిగా నమోదు చేశారు. గతంలో ఆయన ఇంట్లో భారీగా మద్యం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరో 13మందిపై కేసులు నమోదు చేశారు. ఇన్నోవా కారు, మద్యం సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం విలువ రూ.23,63,203లు ఉంటుందని తెలియజేశారు.

## ప్రలోభాలకు 'సిద్ధం'

మొదటి పేజీ తరువాయి ఊళ్ళగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మినగర్‌లో వైకాపాకు చెందిన నాయకుడు ఇంట్లో భారీగా మద్యం జె.డి టీం స్వాధీనం చేసుకున్నారు. జె.డి టీం ఇచ్చిన పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ముండ్లమూరులోని ప్రభుత్వ వైన్‌షాప్ వద్ద ఇన్నోవా కారులో 20 కేసులు మద్యాన్ని జె.డి టీం వలపన్ని పట్టుకుంది. కారుతో పాటు మద్యం కేసులను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా నాయుడుపాలెంలో 10కేసుల మద్యం స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మినగర్ లో వీరంరెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో 221 మద్యం కేసులను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 251 కేసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.25 లక్షలపైమాటే అని అధికారులు చెబుతున్నారు.

**అధికార పార్టీకి అధికారుల అండ...**

భారీగా మద్యం పట్టుబడటం అధికారుల సహకారంతోనే జరిగిందని విమర్శలు వ్యక్తమౌతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు మాముళ్ళ మత్తు, పర్యవేక్షణ కొరవడటం, సిబ్బంది చేతివాటం ప్రదర్శించారనే విమర్శలు తలెత్తుతున్నాయి. సిబ్బంది కేసుకు అదనంగా వెయ్యి తీసుకొని అధికార పార్టీ నాయకులు మద్యం సరఫరా చేస్తున్నట్లు పలువురు అంటున్నారు. ఒక్కో దుకాణానికి ప్రతి రోజు 30 కేసులు మాత్రమే విక్రయించాలని అధికారులు జీవో జారీ చేశారు. ఉదయం 11 గంటలకు దుకాణం తెరిచిన అరగంటలోనే లిమిట్ అయి పోయిందని తాళాలు వేస్తారు. ముండ్లమూరు, ఊళ్ళగల్లు, మారెళ్ల గ్రామాలలో ప్రభుత్వ మద్యం దుకాణాలున్నాయి. ఈ మూడు దుకాణాల్లో అధికార పార్టీ నాయకులకు, బెల్ట్ షాప్‌లకు మద్యం ఇస్తూ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మండలంలోని ఒక దుకాణం నుంచి నియోజకవర్గంలోని ఒక బార్‌కు కూడా మద్యం తరలిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదిఏమైతేనేమి సిబ్బంది, సెబ్ అధికారులు మూడు పువ్వులు ఆరు కాయలుగా వాళ్ళ పరిస్థితి ఉందని పలువురు బహిరంగగానే విమర్శిస్తున్నారు. ముండ్లమూరు వైన్ షాప్ వద్ద పట్ట పగలే కారులో మద్యం కేసులను తీసుకువెళ్తుండగా జె.డి టీం రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారు. దీని బట్టి అధికారులు పనితీరు ఏవిధంగా ఉందో ఇట్టే అర్థం అవుతుంది. జె.డి టీం అధికారులు రవికుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమమే కూటమి అ'జెండా'



**మొదటి పేజీ తరువాయి** చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని, అధికారంలోకి వచ్చాక బీసీ సబ్ ప్లాన్ నిధులు బీసీల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రవికుమార్ అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 34%శాతం నుండి 24%శాతానికి తగ్గించి, 16,800 పదవులు దూరం చేశారనీ,అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం అని చెప్పారు.

**తెలుగుదేశం ద్వారానే బీసీలకు న్యాయం**

చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం. అంతేకాక అన్ని సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34% రిజర్వేషన్ అమలులోకి తెస్తామని చెప్పారు. జగన్‌రెడ్డి 'ఆదరణ' లాంటి 30 పథకాలు రద్దు చేశారు. రూ.5000 కోట్లతో 'ఆదరణ' పరికరాలిస్తాం, మండల/ నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యా పథకాలు అన్ని పునరుద్ధరిస్తామని, నియోజకవర్గాల్లోని రెసిడెన్షియల్ స్కూళ్లను, జూనియర్ కాలేజ్ లుగా అప్‌గ్రేడ్ చేస్తామని, షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తామని. పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ పునరుద్ధరిస్తామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బీసీ సోదరులంతా ఎన్డీయే కూటమికి అండగా నిలిచి ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి అద్దంకి అసెంబ్లీ, బాపట్ల పార్లమెంట్ స్థానాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాత జయప్రకాష్ నారాయణ, నియోజకవర్గంలోని అద్దంకి పట్టణ, ఐదు మండలాల బిసి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మికి పట్టం కడుతున్న దర్శి ప్రజలు



**మొదటి పేజీ తరువాయి** ఆధ్వర్యంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు. ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి గొట్టిపాటి లక్ష్మి కండువాలు కప్పి సాధారంగా టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తనకు, ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లు పటిష్ఠంగా చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్ దినేష్ కుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఒంగోలు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ నుంచి 25 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పటిష్ఠంగా, సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అందులో భాగంగా ఒంగోలు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ప్రాంగణంలో వున్న వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు ఉదయం 10 గంటల లోపు కార్యాలయ విధులకు హాజరయ్యేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ప్రాంగణంలో వున్న వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది ఈ సమయాన్ని కచ్చితంగా పాటిస్తూ వారి వారి ఐడి కార్డులతో కార్యాలయ విధులకు హాజరై జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. అలాగే రాజకీయ ప్రకటనల ప్రసారం నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి కొరకు వచ్చే వారు నామినేషన్స్ స్వీకరణ రోజుల్లో మధ్యాహ్నం 3 గంటల తరువాత అనుమతి కొరకు రావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ తెలిపారు.

## శ్రీరామనవమి వేడుకల్లో బాలినేని శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు
### - సీతారాముల వారి కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీరామనవమి సందర్భంగా బుధవారం స్థానిక లాయర్ పేటలో మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి నివాస గృహంలో ఉదయం తొమ్మిది గంటలకు బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో బాలినేని శ్రీనివాస రెడ్డి శచీదేవి దంపతులు బాలినేని ప్రణీత్ రెడ్డి శ్రీకావ్య దంపతులు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణ క్రతువులో దక్షిణామూర్తి వేద పురోహితులు ఆధ్వర్యంలో బాలినేని కుటుంబ సభ్యుల చేత రక్షా కంకణాలు ధరింపజేసి, సంకల్పం చేయించారు. అనంతరం విశ్వక్సేన పూజ తదితర ఆరాధన క్రియలతో కళ్యాణ ఘట్టాన్ని మనోహరంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి దంపతులు మాట్లాడుతూ లోక క్షేమం కొరకు ప్రజలందరూ సుఖసంతోషాలతో సీతారాములుగా అన్యోన్య దంపతులుగా జీవితం గడపాలని వారు తెలిపారు.పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు శ్రీరామ జయ రామ నామాలు పఠిస్తూ కళ్యాణాన్ని వీక్షించారు. బాలినేని నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో చిన్నారులు, పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.

## గన్నవరం, చెన్నంపల్లిలో టిడిపి ప్రచారం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్‌డిఎ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఉగ్ర ఆదేశాల మేరకు మండలంలోని గన్నవరం పంచాయతీలోని చెన్నాంపల్లి, గన్నవారం గ్రామంలో 4వరోజు కార్యక్రమంలో భాగంగా టీడీపీ ప్రభుత్వం వస్తే చంద్రబాబు అమలు చేసే సంక్షేమ పథకాలు, ఉగ్ర చేసే అభివృద్ధి గురించి డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు వివరించి వచ్చే మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి వేయించి అసెంబ్లీ అభ్యర్థి డా ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఇరువురుని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ టీడీపీ నాయకులతో కలిసి మండల టీడీపీ నాయకులు పాల్గొనటం జరిగింది.

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీరాముని వేడుకలు అత్యంత వైభవంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తిమ్మాపురం గ్రామంలో పట్టాభి రామ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు రామశర్మ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవం ఉభయ దాతలతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొగ్గరపు సునీత రమేష్, రావికింది సుబ్బరత్నం,డి.వెంకటసుబ్బయ్య, ఎం.రమణయ్య, ఎం. రాములు, ఎం.వెంకటసుబ్బయ్య, గ్రామస్తులు, గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవం తిలకించారు.

**వెలిగండ్లలో...**



మండలంలోని అన్ని రామాలయాల్లో శ్రీరామ పర్వదినాన్ని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో సీతారామ కళ్యాణ జరుపుకు న్నారు. మండల కేంద్రమైన వెలిగండ్లలో మొగుళ్లూరు, నాగులారం, కొటాల పల్లి, నాగిరెడ్డిపల్లి, అగ్రహారం, ఆర్లిపురం, గన్నవరం గ్రామాల్లో రామాలయం లైటింగ్‌తో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీతారాముల కళ్యాణంలో కదిరి బాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలం వారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని వైభవంగా జరిగిన శ్రీకోదండ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు దంపతులు కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో వివిధ కదిరిబాబురావు దంపతులు కుటుంబసభ్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కోదండ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కదిరిబాబురావు దంపతులు కుటుంబసభ్యులు పాల్గొని స్వామివార్లకు ముత్యాల తలంబ్రాలు పోశారు. ఈసందర్భంగా దేవ స్థానం అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో కదిరి బాబు రావు కుటుంబసభ్యులను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారధి, కుటుంబ సభ్యులు, ప్రకాశం జిల్లా పీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి, సాని కొమ్ము శ్రీనివాసులు రెడ్డి, ముత్యాల సుధాకరరెడ్డి ,ఇరగని చలపతిరావు, కె.రామిరెడ్డి, సర్పంచ్ షేక్ బుజ్జి, కందుల శ్రీనివాసులురెడ్డి, గట్ల విజయ భాస్కరరెడ్డి, బొట్టు శ్రీను, షేక్ ఫయాజ్, సంధాని, మస్తాన్ వలి, కదిరి రవణయ్య, గోను చంద్రశేఖరరెడ్డి, శ్రీరాం శ్రీనివాసులు, అల్లు శ్రీనివాసులు, కదిరి నరసింహ, రావూరి శ్రీనివాసులు, వాకా ఆదినారాయణ, కాశిరెడ్డి, నారాయణ రెడ్డి, గ్రామస్థులు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.





## పలు దేవాలయాల్లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రావూరిపేట శ్రీ సీతారామ దేవస్థానం, శివాలయం మరియు రామన్నపేట శ్రీ రాజగోపాల స్వామి మందిరము నందు గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాగ వెంకట శివ శంకర్ రావు, సతీమణి రాజేశ్వరి కళ్యాణ పీటలపై కూర్చొని స్వామి వారి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్, శరత్ చంద్ర, గుత్తి శ్రీనివాస్ బాబు, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మీయ విందులో కరణం బలరామకృష్ణమూర్తి



వేటపాలెం, మేజర్‌న్యూస్: శ్రీరామ నవమి పండుగ సందర్భంగా వేటపాలెం మండలం రామన్నపేటలో మాజీ సర్పంచ్ బట్ట లీలనంద ప్రసాద్, అనంత లక్ష్మీ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డైరెక్టర్లు, మాజీ సర్పంచ్లు, సర్పంచ్, వార్డు మెంబర్లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి టీడీపీలో సచివాలయ కన్వీనర్ శివకుమార్ నాయుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ సమక్షంలో గిద్దలూరు పట్టణానికి చెందిన సచివాలయ కన్వీనర్ బేతంశెట్టి శివకుమార్ నాయుడు, మజ్జారి మహేష్ కుమార్‌లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## కొత్తపేట రామాలయంలో ఆమంచి ప్రత్యేక పూజలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలోని రామాలయంలో శ్రీరామ నవమి పండగ సందర్భంగా ప్రత్యేక పూజలో చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమంచి వెంట కంకట మోహన్‌రావు, మిరియాల శీను, సోమిశెట్టి రమేష్, చుండూరి శ్రీ నివాసరావు, తన్నీరు సురేష్, ఎర్ర గోపు రాంబాబు, కటకం స్వాములు, రామాయణం ప్రసాద్, మధు, ప్రతాప్ జగ న్నాథ రావు, తన్నీరు వెంకటేష్, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం తరతరాలుకు ఆదర్శప్రాయం



రేపల్లె, మేజర్‌న్యూస్: సకల గుణధాముడు, ఏకపత్నీవ్రతుడు,శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శప్రాయమని రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏటా వసంత రుతు ఓవులో చైత్రశుద్ధ నవమి రోజు వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఎన్ని కష్టాలు ఎదురైనా శ్రీరామచంద్రుడు ఏనాడూ ధర్మాన్ని వీడలేదన్నారు. కష్టనష్టాల్లోనూ ఒకే మాట ఒకే బాటగా సాగిన జగదభిరాముడు మనందరికీ ఆదర్శప్రాయుడని,పుణ్య దంపతులు సీతారాముల కళ్యాణం ఈ లోకానికి పండుగ రోజని తెలియజేశారు. రామరాజ్యం తరహాలో మంచి పాలన అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోడీ లకు ఆ రాముల వారి ఆశీస్సులు మెండుగా ప్రసాదించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ శుభాలు కలిగేలా శ్రీసీ తారాముల ఆశీస్సులు నిండుగా లభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని తాడి పాపయ్య బజారుకు చెందిన పేద కుటుంబానికి చెందిన నీలి పాపయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5500 ఆర్థిక సహాయం అందించారు.మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు ఉన్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు.. ఏర్పాట్లు పూర్తి



రేపల్లె, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెల షారోన్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అసెంబ్లీ స్థానాలకు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాటు చేశామన్నారు.ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు. అయితే ఈనెల 21వ తేదీ ఆదివారం కావడం చేత నామినేషన్లకు విరామం ఉన్నట్టు చెప్పారు. నామినేషన్లు అందజేసేందుకు ఆర్.ఓ కార్యాలయం వద్ద ప్రజా ప్రతినిధుల మద్దతుదారులు 100 మీటర్ల దూరంలో ఆగిపోవాలని సూచించారు. అసెంబ్లీ అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీగా డిపాజిట్ చేయాలన్నారు. నామినేషన్ వేయడానికి ఆర్వోల వద్దకు వచ్చే అభ్యర్థి తన తోపాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అభ్యర్థులు నామి నేషన్ దాఖలు చేయవచ్చన్నారు. నామినేషన్ సమయంలో ఆర్వో కార్యాలయం వద్ద వీడియోలు, సీసీ కెమెరాల నిఘా ఉంటుంద అన్నారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి తనను బలపరిచే అభ్యర్థి పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలన్నారు. ఉదయం 11 గంటలకు ముందు సాయంత్రం 3 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్లను తీసుకోమన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరంలో స్థానిక వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్తంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. బుధవారం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకుని ఎండ వేడిమికి ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసికోవాలని ఆర్యవైశ్య సంఘ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పేర్ల నాగేశ్వరరావు చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ప్రయాణీకులకు మజ్జిగ, మంచినీరు సరఫరా చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పేర్ల రాంబాబు, జవ్వాది నవీన్‌కుమార్, బొలిశెట్టి శ్రీకాంత్, పొన్నూరు విజయకుమార్, పేర్ల మంగయ్య, కనికిచర్ల బాలగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితకాలంలో ధర్మాన్ని వీడలేదు





రేపల్లె, మేజర్‌న్యూస్: శ్రీరాములవారు జీవితకాలంలో ధర్మాన్ని వీడలేదని సకల గుణధాముడు, ఏకపత్నీవ్రతుడు, శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శప్రాయమని రేపల్లె వైస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏటా వసంత రుతువులో చైత్రశుద్ధ నవమి రోజు వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఎన్ని కష్టాలు ఎదురైనా శ్రీరామచంద్రుడు ఏనాడూ ధర్మాన్ని వీడలేదన్నారు. కష్టనష్టాల్లోనూ ఒకే మాట ఒకే బాటగా సాగిన జగదభిరాముడు మనందరికీ ఆదర్శప్రాయుడని,పుణ్య దంపతులు సీతారాముల కళ్యాణం ఈ లోకానికి పండుగ రోజని తెలియజేశారు. రామరాజ్యం తరహాలో మంచి పాలన అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మంచి శక్తిని ప్రసాదించాలని,రాష్ట్ర ప్రభుత్వానికి రాముల వారి ఆశీస్సులు లభించాలని ప్రార్థించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శుభాలు కలిగేలా శ్రీసీతారాముల ఆశీస్సులు నిండుగా లభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కూటమి అభ్యర్థి అనగాని ని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రస్తుత ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ నిరంతర శ్రమిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం పట్టణంలోని 22,23, 24,25, వార్డులలో శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు అందించబోతున్న పథకాలను ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసపు మాటలు చెప్పి అధికారం చేపట్టి రాష్ట్రాన్ని 30 సంవత్సరాలు వెనక్కి నెట్టారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటే మన పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని దానికి అనుగుణంగా కూటమి అభ్యర్థులను అందరం కలిసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తులసి దుర్గ,ల్యాబ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అనగాని గెలిపి లక్ష్యం: తెలుగు ప్రొఫెషనల్ వింగ్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలు సైకిల్ గుర్తుకి ఓటు వేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో నాలుగో రోజు సైకిల్ యాత్ర నిర్వహించారు. బుధవారం మండలంలోని రాజోలు, తూర్పుపాలెం గ్రామాలలో ప్రతి వీధికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగారు. సైకిల్ గుర్తుకి ఓటేసి అనగాని సత్యప్రసాద్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రేపల్లె జనసేన సమన్వయకర్త మత్తి భాస్కరరావు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పృథ్వి, బిజెపి నాయకులు కందుల చంద్రమౌళి, కృష్ణ ప్రసాద్, నాగుల నరేంద్ర, తుళ్లూరు నాగబాబు, చందనం శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, ఏనుగులు కోటేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు, ప్రసాదం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లి నామినేషన్‌కు భారీగా జన సమీకరణ

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలం నుంచి గురువారం భారీగా ప్రజలు బూచేపల్లి నామినేషన్‌కు బయలుదేరి నట్లు వైఎస్ఆర్సిపి పార్టీ జడ్పిటిసి నాగిరెడ్డి అన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు దర్శి నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గురువారం నామినేషన్ దర్శిలోనీ ఎమ్మా ర్వో ఆఫీస్ నందు ఉదయం ఎన్నికల దరఖాస్తును నమో దు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి దర్శి నియో జకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ కర్తలు నాయకులు జగన్ అభిమానులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అభిమానులు భారీగా హాజరుకానున్నారు అందులో భాగంగా కురిచేడు మండలం నుండి దాదాపుగా 5000 మంది ప్రజలు ఆయనకు మద్దతుగా వివిధ వాహనాల ద్వారా ద్విచక్ర వాహనాలు ద్వారా గురువారం నామినేషన్ దాఖలు సమ యంలో దర్శికి చేరనున్నట్లు భారీ ర్యాలీలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తో నడవనున్నట్లు వైఎస్ఆర్సిపి పార్టీ వారు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. నియోజకవర్గ మొత్తంగా 50 వేలకు పైచిలుకు ప్రజలు 5 మండలాల నుండి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి మద్దతుగా ర్యాలీగా ఉండేటట్లు తెలుస్తుంది.

## దర్శి ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీరాముడు ధర్మ పాలన కోసం ఎలా అయితే అవమానాలు ఎదుర్కొన్నాడో మన చంద్రబాబు నాయుడు కూడా అలాగే అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల కోసం జైలుకు వెళ్లారని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కూటమి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం చంద్రబాబు పవన్ కళ్యాణ్‌ల ప్రభుత్వం అధికారంలోకి రావాలి. ప్రజారంజక పాలన మనందరం చూడాలి. ఆ ఎజెండాతో ప్రజలందరూ ఈ శ్రీరామ నవమి రోజున సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని మీ ఇంటి ఆడపడుచుగా, మీ ఆడబిడ్డగా, మీ అక్కగా చెల్లిగా గొట్టి పాటి వారసురాలుగా మీ కుటుంబ సభ్యురాలుగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆదరించండి, అభిమానించండి. నేను మీ అభిమానానికి రుణపడి ప్రజాపాలన అందిస్తాను. నన్ను నమ్మండి. వచ్చే ఎన్నికల్లో నాకు, అనుభవజ్ఞులు పెద్దలు ఎంపీ మాగం టి శ్రీనివాస్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపిం చాలని మరొక్కసారి శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరినీ కోరుకుంటున్నట్లు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

# డాక్టర్ అఖిలేష్ ప్రచారంతో జోష్ లో తెలుగుదేశం శ్రేణులు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంతో పేద వర్గాలకు,విధాలుగా తోడ్పాటును అందించే సూపర్ సిక్స్ పథకాలు అమలవుతాయని వేమూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ అఖిలేష్ బాబు అన్నారు. మండలంలోని ఓలేరు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే ము మ్మనేని వెంకటసుబ్బయ్య,మండల పార్టీ అధ్యక్షుడు వాకా ఆనంద శేషుబాబు ఆధ్వర్యంలో ఆయన నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ బాబు సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేసి ఆ పథకాల గురించి వివరిం చారు. పథకాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు.డాక్టర్ అఖిలేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి ఆనందబాబు,ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాదులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసే విషయంలో నూ, ప్రజలకు చైతన్య కలిగించే విధానంలో నాయకులు, కార్యకర్తలు,భాగస్వాములు కావాలని కోరారు. చంద్రబాబు రూపొందించిన సూపర్ 6 పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయా యన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ 15వందలు,తల్లికి వందనం క్రింద చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ 15వేలు, సంవత్సరానికి ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు,మహిళలందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,రైతన్నకు ప్రతి ఎటా రూ 20వేలు ఆర్థిక సాయం,ప్రతి ఒక్క నిరుద్యోగికి నెలకు రూ 3వేలు నిరుద్యోగ భృతి,బీసీ రక్షణకు ప్రత్యేక చట్టం, రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటి పథకాలు చంద్రబాబు ప్రకటిం చారని,అఖిలేష్ అన్నారు.ఈ పథకాల పట్ల ప్రతి ఒక్కరి మోములు ఆనందం కనిపిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మోటూరు పుణ్య శ్రీనివాసరావు,వేములపల్లి జగన్నాథరావు,మాజీ ఎంపీటీసీ వాకా శ్రీనివాసరావు ఓలేరు గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

# కమనీయం కోదండరాముని కళ్యాణం





కొండపి, మేజర్‌న్యూస్: కొండపిలో శ్రీరామ నవమి సం దర్భంగా స్థానిక కోదండ రామాలయం ఎదుట ఏర్పాటు చేసి న కల్యాణ వేదికపై కోదండ రాముని కళ్యాణం కన్నుల పం డుగలా జరిగింది. పట్టువస్త్రాలు ధరించిన జానకి సమేత కోదండపాణితో పాటు లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి వేది కపై కొలువు తీరారు. వేద పండితుల మంత్రోచరణాలతో సీతారాములు ఒకటైయ్యారు. ఆ కమనియా దృశ్యాని చూసే ందుకు మండుటెండను సైతం లెక్క చేయకుండా భక్తులు అధిక సంఖ్యలో హజరయారు. స్వామి కళ్యాణం వీక్షించి, వడపప్పు-పానకం ప్రసాదంగా అందుకున్నారు. భక్తుల సౌక ర్యర్థం ఆలయ కమిటీ వారు, చల్లటి గాలి పంకాలు, మం చినీళ్లు, మజిగ, అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. కార్యక్ర మంలో భాగంగా మండలంలోనే అత్యంత ఎతైన అభయా ంజనేయ స్వామి విగ్రహం ఉన్న కె.ఉప్పలపాడులో అర్చకు లు రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సీతా రామ కళ్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండల పరిధిలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రులు బుధవారం సీతారామ కళ్యాణం తో ముగిశాయి. మండలంలోని చావలి గ్రామంలో శ్రీరామకోటి స్తంభం వద్దనున్న శ్రీ రామాలయం లో సీతారాముల కళ్యాణం ను కాపు సంఘం ఆధ్వర్యంలోఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ పూజలో ప్రసాదం వెంకటచలం-విజయ లక్ష్మి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రుత్వికులు మాట్లాడుతూ రామా యణం శ్రీరాముని జీవితం భారత దేశం లోని హిందువులందరి ఆత్మఅని,కావున గ్రామ గ్రామాన వాడవాడలా రామాల యాలు సీతారామ కళ్యాణం మహో త్సవాలు వైభవంగా జరుపుకోవటం ఆనవాయితీ అన్నారు. మన జీవితాలు మన కుటుంబాలు బాగుపడాలంటే రాముని జీవితాన్ని రామాయణాన్ని మనసుకు పట్టించుకోవాలని తద్వారా మానవుడు మంచి మార్గంలో నడుస్తాడని తెలియజేశారు. అదేవిధంగా వేమూరు మండల పరిధిలో ని గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో రాములోరి కళ్యాణాలు ఘనంగా నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు 39వ వార్షిక కళ్యాణమహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానంలో ప్రత్యేక పూజలుచేసి అనంతరం స్వామివార్లను అలంకరించి ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంలో పీఠంపై ప్రతిష్ఠించి వేదమంత్రాల మధ్య ఉభయదాతలచే సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించి స్వామి వార్లకు ముత్యాల తలంబ్రాలు పోసి అనంతరం స్వామి వారికి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చారు. స్వామివారి కళ్యాణమహోత్సవం సందర్భంగా కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మల జ్ఞాపకార్థం కుమారులు భక్తులకు బోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామస్థులతో సహ పరిసరగ్రామాల నుండి ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# 50 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జంగంరెడ్డిపల్లి, లింగారెడ్డి కాలనీలకు చెందిన 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మేకల అచ్చయ్య, మేకల చిట్టిబాబు, బండారు దేవదాసు, బండారు ఆంథోని, పుప్పాల సుధాకర్, ముక్కెర బాబు, పులివెముల రాంబాబు, బోదాల వినోద్ కుమార్, బూదాల ఎల్లయ్య, బూదాల నయోమియా, కొమ్ము రాజయ్య, కొమ్ము కొండయ్య, కొమ్ము సామేలు, కొమ్ము ప్రభాకర్, కొమ్ము సంతోష్ కుమార్, కొమ్ము రూబేను, కొమ్ము కోటయ్య, కొమ్ము జకరయ్య, పులివెందుల రాజేష్, మంద ఎలిజెర్, మంద బాబు, కొమ్ము దానయ్య, బుదాల చందు, కొమ్ము రవి, కొమ్ము పెద్ద ఏసు, కొమ్ము శేషయ్య, కొమ్ము దానయ్య, పుప్పాల జానకమ్మ, బూదాల రాణి , బుదాల ఎస్తేరమ్మ, కొమ్ము మరియమ్మ, కొమ్ము కొండమ్మ , పులి వేముల అచ్చయ్య, కొమ్ము డేవిడ్, బుదాల నాగేష్, పులి వేముల కోటయ్య, పులి వేముల రామయ్య, ఎలిమేల భాస్కర్, మేకల ప్రభాకర్, పులివెముల భాస్కర్ , ఎలిమెల గురవయ్య, పులి వేముల దివాకర్ , బూదాల చిన్నబాబు , పులి వేముల మహేష్ బాబు, బుదాల జేమ్స్ , కొమ్ము గురవయ్య, ఎలిమెల యెహెూన్, కొమ్ము గురవయ్య, మేకల గాలేషు, మేకల చినగాలేషు, పులి వేముల ఎద్ద యోహాను, పులి వేముల గురవయ్య తదితర 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కందుల నారాయణరెడ్డి తోనే ప్రత్యేక జిల్లా సాధ్యమని భావించి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ పులియేముల ఏసుదాసు, జాన్, మేకల అచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బారెడ్డి, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మండల జనసేన పార్టీ అధ్యక్షుడుగా చిరంజీవి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల జనసేన పార్టీ అధ్యక్షుడుగా తూర్పు గంగవరం గ్రామానికీ చెందిన యర్రంశెట్టి చిరంజీవిని నియమిస్తూ దర్శి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి గరికిపాటి వెంకట్ తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్ కే.వేంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గం కాపు జేఏసి మహిళా అధ్యక్షురాలు ఎమ్.సుజాత, తోట కృష్ణ, తూము రవి, తోట సుబ్బరావు, తోట అయ్యప్ప, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం

## - టీడీపి ఎమ్మెల్యే అభ్యర్ధి ఉగ్ర నరసింహారెడ్డి

## - టీడీపిలో 93 కుటుంబాలు చేరిక

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తెదేపాకు మద్దతు పలకాలని టీడీపి ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అమరావతి గ్రౌండులో కనిగిరి మండలం భూతంవారిపల్లికి చెందిన 12 కుటుంబాలు, తుమ్మకుంటకు చెందిన 12 కుటుంబాలు, పామూరు మండలం తూర్పు



కట్టక్రిందపల్లికి చెందిన 21 కుటుంబాలు, కోడిగుడ్లపాడుకు చెందిన 48 కుటుంబాలు బుధవారం వైసీపి ని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్ధి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రగతి పట్టాలెక్కడంతోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. వైసీపి పాలనలో విసిగి పోయిన ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుపై నమ్మకంతో వైసీపీని వీడి తెదేపాలో చేరుతున్నారని తెలిపారు. టీడీపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మాగుంట శ్రీనివాసులు రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసీ చైర్మన్ డి.చంద్రశేఖర్, నాయకులు ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, బి.జయరామిరెడ్డి, డి.మాల్యాద్రి, కేటీఆర్, ఏ.బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

# జగన్ పాలనలో దళితులపై పెరిగిన దాడులు

## అనమనమూరు గ్రామంలో ఎమ్మెల్యే గొట్టిపాటి ఎన్నికల ప్రచారం







అద్దంకి మేజర్ న్యూస్. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని, రాష్ట్రంలో జరిగిన హత్యలన్నీ సర్కారు హత్యలేనని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిసపాడు మండలంలోని అనమనమూరు గ్రామంలో బుధవారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్ధి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీగా కృష్ణ ప్రసాద్ ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన హత్యలన్నీ సర్కారు హత్య లేనని, శిరోముండనం కేసులో 18 ఏళ్ళ శిక్ష పడిన తోట త్రిమూర్తులను జగన్ రెడ్డి వెంటనే బహిష్కరించాలన్నారు. తోట లాంటి నాయకులకు టిక్కెట్ ఇస్తే దళితుల మానప్రాణాలకు రక్షణ ఉండదని అంబేద్కర్ రాజ్యాంగంపై జగన్ కు ఏ మాత్రం గౌరవం ఉన్నా తోట త్రిమూర్తులను వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలన్నారు. జగన్ పాలనలో 185 మంది దళితులపై హత్యలు అత్యాచారాలు జరిగాయని బీహార్ కంటే దారుణంగా రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. నాగమ్మ హత్యను ఖండించడానికి వెళితే అనిత, ఎంఎస్ రాజు పై అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారని అంబేద్కర్ రాజ్యాంగం పై జగన్ కు గౌరవం ఉంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యను జగన్ విదేశీ విద్యగా మారుస్తాడా అంటూ ప్రశ్నించారు. జగన్ సంక్షేమాన్ని మరచి హత్యలను ప్రోత్సహిస్తున్నాడని అన్నారు.

**దళితులను అణచివేయడమే జగన్ లక్ష్యం...**

జగన్ రెడ్డి నీ నమ్మి దళితులు మోసపోవద్దని దళితులను అణచివేయటమే జగన్ లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. దళితుల ఎదుగుదలను అడ్డుకొని ఆర్థికంగా ఇబ్బంది పెట్టాడని మండిపడ్డారు. దళితుల విశ్వనీయతను జగన్ కోల్పోయాడని దళితులకు తీవ్ర అన్యాయం చేసిన జగన్ కు తప్పకుండా వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

**వాల్మీకి బోయలకు తీవ్ర అన్యాయం...**

తెలుగుదేశం హయాంలో వాల్మీకి, బోయల్ని సత్యపాల్ కమిటీ వేసి అసెంబ్లీలో తీర్మానం కూడా చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల తర్వాత కొత్త తీర్మానం అంటూ వాల్మీకి బోయలకు జగన్ రెడ్డి తీరని అన్యాయం చేశాడని అన్నారు. వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు చేసి రెండు వందల కోట్ల నిధులు తెదేపా ప్రభుత్వం ఇచ్చిందని, వాల్మీకిలు ఏ వృత్తిలో ఉన్న వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి సబ్సిడీ రుణాలు ఇస్తామని తెలిపారు. ఎన్టీఆర్ చంద్రబాబు ఇరువురు బీసీలను నాయకులు చేస్తే జగన్ రెడ్డి నిధులు విధులు లేని స్థానాల్లో బీసీలను నియమించి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైకాపాకు బుద్ధి చెప్పే రోజు అతి దగ్గరలోనే ఉందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# పెద్దపవనిలో నాగేశ్వరరావుకు జన నీరాజనం

## - టిడిపిలో చేరిన వైకాపా నాయకుడు రామిశెట్టి



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీకి కందుకూరునియోజకవర్గం కంచుకోటగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మారుస్తున్నారు. టిడిపిలోకి చేరికల పర్వం భారీగా కొనసాగుతున్న తరుణంలో తాజాగా లింగసముద్రం మండలంపెదపవనికి చెందిన వైకాపా నాయకులు భారీగా ఇంటూరినాగేశ్వర రావు సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. పెదపవని గ్రామంలో నాగేశ్వర రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్థులు, మహిళలు నాగేశ్వరరావును ఘనంగా ఆహ్వానించారు. గుమ్మడికాయలతో దిష్టి తీసి,మహిళల హారతులు ఇస్తూ... పూలవర్షం కురిపిస్తూ... మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు వేలాదిగా తరలిరాగా విజయోత్సవాన్ని తలపించేలా సందడిగా పెదపవని వీధులు మారాయి. నాగేశ్వరరావు దీవెనలు, శుభాశీస్సులు అందిస్తూ.. ఈసారి గెలిచేది నువ్వేనయ్యా అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో వైసిపి ముఖ్య నాయకుడు రామిశెట్టి మాలకొండయ్యతో పాటు ఆయన ఆధ్వర్యంలో



వివిధ వర్గాల నుంచి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గొర్రెపాటి సాంబయ్య, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి పూరిమెట్ల మాల్యాద్రి, జనసేన నాయకులు డేగల దొరస్వామి నాయుడు, మలిశెట్టి మనోహర్, మాజీ ఎంపీటీసీ కొండలరావు, పార్టీ నాయకులు రాఘవేంద్ర, కరీముల్లా, హిదయతుల్లా నారిశెట్టి వెంకటేశ్వర్లు చావా నరసయ్య, మలిశెట్టి మాల్యాద్రి, నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ నరసింహారావు, మండల స్థాయి నాయకులు, గ్రామ పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థి దద్దాల గెలుపుకు కృషిచేయాలి

## - మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, పార్లమెంట్ యంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిల విజయానికి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. బుధవారం శీలంవారిపల్లె కదిరి క్యాంపు కార్యాలయంలో కదిరిబాబురావు,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, రెడ్డికార్పొరేషన్ ఛైర్మెన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీ బ్యాంకుఛైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి,



జడ్పీటీసీలు, ఎంపీపీలు, యంపిటీసీలు, సర్పంచులు, మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో నాయకులు సమన్వయంగా పనిచేసి సీఎం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించి ప్రజలు వైసీపీ ఫ్యాన్ గుర్తుమీద ఓటు వేసేవిధంగా గ్రామాలలో విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా ఓటరుజాబితా దగ్గర పెట్టుకొని వలస ఓటర్లను గుర్తించి గ్రామాలకు రప్పించి పోలింగులో పాల్గొనే విధంగా చూడాలని తెలిపారు. గ్రామస్థాయిలో తటస్థ ఓటర్ల మీద ప్రత్యేకదృష్టిపెట్టి వైసీపీకి అనుకూలంగా ఓటువేసే విధంగా చూడాలని తెలిపారు. గ్రామస్థాయిలో నాయకులు మనస్పర్థలు విడనాడి పార్టీ విజయానికి కృషిచేయాలని వైసీపీ అభ్యర్థులు గెలుపు వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, కనిగిరి జడ్పీటీసీ ఎమ్.కస్తూరిరెడ్డి, మండలవైసీపీ అధ్యక్షులు బి.వెంకటయ్య, వైస్ యంపిపి దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, భైరవకోన ట్రస్ట్ బోర్డుఛైర్మన్ సిద్దు రమణారెడ్డి, వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్రకార్యదర్శి వైయస్సార్‌టియుసి జిల్లా అధ్యక్షుడు మేకలబాలు, సర్పంచులు సిహెచ్ రాదాకృష్ణారెడ్డి, బొట్ల చిరంజీవి, వై.ప్రవీణ్ కుమార్, వై.సుబ్బయ్య, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, నాయకులు కదిరి రమణయ్య, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, బోయిన జానీ, మిరియం వెంకటేశ్వర్లు, దుద్దుకురి శ్రీనివాసులు, చోడా రవి, బసివి శేఖర్, బి.దేవరాజు, సంగిశెట్టి వాసు, తోట అశోక్, బి.కొండయ్య, గోను చంద్రశేఖరరెడ్డి, మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, షేక్ ఫయాజ్, మస్తాన్ వలి, సంధాని, యం.రాముారెడ్డి, ప్రతాప్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో వాడవాడలా సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భద్రాచలం రామయ్య కళ్యాణ మహోత్సవం జరిగిన వెంటనే మండలంలోని అన్ని గ్రామాలలో విధిగా సాంప్రదాయబద్ధంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనులు విందుగా జరిగింది. ఎక్కడకక్కడ ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి వడపప్పు పానకంతో పాటుగా నూతన వస్త్రాలు ధరించి తమ స్వగృహంలో వివాహం వేడుకలు జరుగుతున్నట్టుగా భావించి అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని జరుపుకున్నారు. ఇందులో భాగంగా కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభోగంగా ఆలయ ధర్మకర్త సూర వెంకట సుబ్బయ్య గుప్త ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు సహకారంతో స్వామివారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి పందిరి వేసి వివాహాన్ని కనులు పండగ జరిపించారు. అనంతరం వివిధ రకాల వంటకాలతో కూడిన ప్రసాదాలు పంపిణీ చేశారు. కోదండ రామ స్వామి యొక్క కళ్యాణ మహోత్సవం చూడటానికి భక్తులు చాలా ఉత్సాహంగా ఎండ సైతం లెక్కచేయకుండా ఉండి కనులారా చూసి





ఆనందాన్ని పంచుకున్నారు. ఏదైనా ఎప్పటికీ 4 యుగాలు గడిచినప్పటికీ ఆ యొక్క లోకాభిరాముని అక్క కీర్తి ప్రతిష్టలు ఏమాత్రం తగ్గకుండా ఇప్పటికీ గ్రామ గ్రామాన స్వామివారి వివాహాని జరిపించటం దానిని ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఆనందంగా కనులు పండగ భక్తిశ్రద్ధలతో పాల్గొనడం హిందూ మత ఒక ప్రత్యేకగా చెప్పవచ్చు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

**ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు అడ్డకట్ట వేయాలి**

**చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేయాలి**

**జిల్లా పోలీసుఅధికారుల సమీక్షలో గుంటూరురేంజ్ ఐజి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలు, ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, డ్యూటీల విషయంలో పాటించాల్సిన నియమాలు, పోలీస్ శాఖ తరుపున ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై పోలీస్ అధికారులతో గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, చెక్ పోస్టుల వివరాలు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు మొదలైన విషయాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ ఐ.జికి వివరించారు. ఈ సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్‌కు అనుగుణంగా అప్రమత్తత, పారదర్శకత, నిష్పక్షపాతంతో విధులు నిర్వహించాలని, ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా



వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూచించారు. 2024సం.లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ఏప్రిల్ 18 నుండి 25 వరకు జరగనున్నందున ఎన్నికల నియమావళి ప్రకారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలక్షన్ క్యాంపెయిన్ వచ్చే ముఖ్యమైన వి.వి.ఐ.పిలకు భద్రతా ఏర్పాట్లను, అందుకు తగిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లల గురించి క్షుణ్ణంగా చర్చించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ ప్రణాళికాబద్ధమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, తగిన మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎలక్షన్ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రకారం పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో తగిన భద్రతపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, తరచూ పెట్రోలింగ్ చెయ్యాలన్నారు. ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల ఎలక్టోరల్ ఆఫెండర్లు, శారీరిక, భౌతిక దాడి చేసిన వారు నేర చరిత కల్గిన వారిని బైండోవర్ చెయ్యాలని, బైండ్ ఓవర్ ఉల్లంఘించి మరలా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చెయ్యాలన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ పాటించాలని, ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ(క్రైమ్) యస్.వి. శ్రీధర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, సిహెచ్ శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్పీ షేక్ షహబాజ్, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ సీతారాముల కల్యాణం

**సాయిబాబా మందిరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు - పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన దంపతులు**

**కల్యాణ మహోత్సవంలో భక్తజన సందోహం - రామనామ జపంతో మార్మోగిన కల్యాణ వేదిక**

**పూజలు, అన్న సంతర్పణ ప్రారంభించిన శిద్దా రాఘవరావు దంపతులు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు ఆధ్వర్యంలో ఒంగోలు లాయర్‌పేట సాయిబాబా మందిరంలో బుధవారం సీతా రామ కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు కల్యాణ వేడుకలలో పాల్గొని స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. శ్రీరామనవమి సందర్భంగా సాయి బాబా ఆలయం ట్రస్ట్ సభ్యులు గంజాం విజయ శివకుమార్, సుబ్బలక్ష్మి, సాయిబాబా, సాయిరాజ్, శ్రీధర్‌రెడ్డి, హరనాథ్ రెడ్డి,మేడా జయరాం, చంద్రారెడ్డి, డాక్టర్ ప్రసాదరావు, శిద్దా రాఘవరావు దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమానికి శిద్దా రాఘవరావు దంపతులు పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు సాయిబాబా మందిరంలో వేంచేసి ఉన్న గణపతి ఆలయం, షిర్డీ సాయి బాబా మందిరం, దత్తాత్రేయ స్వామి, ద్వారక మాయి, ధుని, రాజ రాజేశ్వరి అమ్మవారు, శిద్ద రాజరాజేశ్వర మరకత లింగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయి బాబా మందిరంలో ప్రత్యేకంగా సర్వాంగ సుందరంగా అలంకరించిన సీతారామ కల్యాణ వేదిక వద్ద శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు సీతారామ స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు భక్తిశ్రద్ధలతో సమర్పించడంతో శ్రీరామనామ జపంతో కల్యాణ వేదిక మార్మోగింది. కల్యాణ మహోత్సవం వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణానికి విచ్చేసిన భక్తులందరికి కల్యాణ తలంబ్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు,బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా సాయి బాబు, డా.సుబ్రమణ్యం, చీమకుర్తి కోటిలింగం దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనను అంత మొందించేందుకే వలసలు

**దారపనేని చంద్రశేఖర్, ఉగ్ర సమక్షంలో 48 కుటుంబాలు టిడిపిలో చేరిక**

**టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఉగ్ర నరసింహారెడ్డి**

పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ అరాచక పాలనను అంతమొందించేందుకు వైసీపీ నుంచి టిడిపిలోకి నాయకులు, కార్యకర్తలు వలసలు వస్తున్నారని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని తూర్పు కోడిగుడ్ల పాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లోని వైసీపీ నాయకులు కార్యకర్తలు 48 కుటుంబాలు టిడిపిలో చేరారు. బుధవారం కనిగిరి లోని అమరావతి గ్రౌండ్‌లో దారపనేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తూర్పు కోడిగుడ్లపాడు, పోతవరం, జంగాలపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ పాలనలో నాయకులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసిన సందర్భాలు ఎక్కడ లేవన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడు సీఎం తప్పకుండా కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, మాజీ సర్పంచ్ మానం గురవయ్య, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాలనాగయ్య, దారపనేని చిన్న చెన్నయ్య, తిరివీధి కేశవ, దారపనేని రాజేంద్ర, మిరియం సుబ్బరాయుడు, నాగినేని రమేష్, గడిపూటి వెంకటేశ్వర్లు, ఇండ్ల చెరువు లక్ష్మయ్య, చెనికల మల్లికార్జున, గడిపూడి తిరుపాలు, చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జునరావు, తాళ్లూరి పాములయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.








# మీ ఇంటి ఆడ బిడ్డను ఆదరించండి

**రాజానగరం, మాల్యాపురం అభివృద్ధి గొట్టిపాటి కుటుంబం బాధ్యత**

**గ్రామంల్లో ఎన్నికల ప్రచారం చేసిన గొట్టిపాటి లక్ష్మీ**

**ప్రచారంలో మాజీ ఇన్‌చార్జ్ పమిడి రమేశ్**



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: మాల్యపురం గ్రామాలలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ వలి గ్రామ ప్రజలు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీకు నేను ఒక రైతు బిడ్డగా గొట్టిపాటి ఆడబిడ్డగా మీ ఇంటి బిడ్డగా హామీ ఇస్తున్నా, పాల ధరలు, గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకుంటానన్నారు. పాడి పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తాం, అమూల్ డైరీని ప్రభుత్వ కాంట్రాక్ట్ నుండి తీసివేస్తామని, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు గతంలోని చెప్పి ఉన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ప్రాజెక్ట్‌ని ముందుకు తీసుకువెళతానని హామీ ఇచ్చారు. రాజా నగరం గ్రామం అభివృద్ధి మాతా మా బాబాయ్ గొట్టిపాటి రవికుమార్ అప్పట్లో 150 కాలనీలు కట్టించడం జరిగిందని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు వై.చిరంజీవి పార్లమెంట్ కార్యదర్శి సభ్యులు మనం రమేష్, శాగం కొండారెడ్డి, వి.సుబ్బయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, సీనియర్ నాయకులు రాచకొండ వెంకటరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కైపు నాగార్జున్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బడే, దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్.పరిశుద్ధరావు, దర్శి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మీరా మొహిద్దీన్, హనుమారెడ్డి, సినియర్ నాయకులు గోపి రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, (చందన) మాజీ ఛైర్మన్ సానె అంజనేయలు ఇమ్మనియెలు జనసేన నాయకులు తోట కృష్ణ, తూము రవి, తెలుగు, యువత వై. సుధాకర్ రెడ్డి, జాస్తి గిరిబాబు, వై. అంజిబాబు, చట్లా డానీ, సానే సురేషు, సాయి, నేరెళ్ళ కిశోర్, కే. రామ లక్ష్మయ్య, కృష్ణ రెడ్డీ, గూడ పుల్లారెడ్డి, వై. కాశీ రెడ్డీ, పాలెం అంజిరెడ్డీ, బెల్లం కొండ వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, కాపు జెఎసి రాష్ట్ర కన్వీనర్ కే. వెంకటేశ్వర్లు, శాంసన్ .బి కార్తీక్, అన్వర్, వీర నాగిరెడ్డి, శ్రీను, భద్దుల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, పేరి రెడ్డి, ఎన్ ఆదినారాయణ రెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులూ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి 30 కుటుంబాలు చేరిక



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరంలో టిడిపి పార్టీ నుండి వైఎస్ఆర్‌సీపీ పార్టీ లోకి 30 కుటుంబాలు దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు.

## 30 కుటుంబాలు టీడీపీలో చేరిక



దర్శి, మేజర్‌న్యూస్: దొనకొండ మండలంలోని పోలెపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. పోలెపల్లి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు దొనకొండ మండల టిడిపి నాయకులు కందుల నారపరెడ్డి, వినయ్ కుమార్, భూషణం, జాన్ మార్క్ ఆధ్వర్యంలో గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ముగిసిన వసంత నవరాత్రి పూజలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొనిమండల కేంద్రమైన భట్టిప్రోలు లోనున్న శుక్రవారోత్సవ కమిటీవారి ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు శ్రీరామ మరియు శ్రీలలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగి నవమి రోజుతో ముగి శాయి. స్థానిక ఆర్యవైశ్యకళ్యాణమండపంలో శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి వారి ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణ మహొత్సవం నిర్వహించారు.అనంతరం నారా యణ సేవ జరిగింది.ఈ కార్యక్రమంలో కోట సంధ్యా రాణి, శ్రీవాణి, ముద్దుల నళిని, పులికొండ దేవసేన ఆం డాళ్, మానేపల్లి కుమారి,ఎండూరు సూర్యప్రభ,దర్శి శశిక ళ,పాలకుర్తి నిర్మల,పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణంలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు



దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి రోడ్‌లోని సీతారామ స్వామి దేవస్థానంలోని రాములవారి కళ్యాణోత్సవం, పొదిలి రోడ్డులోని సీతారాముల వారి దేవస్థానంలో రాముల వారి కళ్యాణోత్సవంలో పాల్గొని సీతారాముల వారిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత సాగర్ దంపతులు దర్శించుకుని శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన అశేష ప్రజానీకానికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ లక్ష్మీతో పాటు సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, స్థానిక జనసేన, బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



బాపట్ల, మేజర్‌న్యూస్: నేటి నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల ప్రక్రియకు నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు పాటించవలసిన ఎన్నికల నియమావళి గురించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏప్రిల్ 18న గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల, ఒక పార్లమెంటు స్థానానికి అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ఊరేగింపులలో పాల్గొనే అభ్యర్థులు, వారి సానుభూతిపరులు ఎన్నికల సంఘం విధివిధానాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా సహకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన వారిపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నామినేషన్ కి వెళ్లే అభ్యర్థులు ఊరేగింపులు ర్యాలీలు నిర్వహించాలంటే కచ్చితంగా సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకోనవలెను.అభ్యర్థులు నామినేషన్ కు బయలుదేరే సమయం, వారు ప్రయాణించే మార్గాన్ని ముందుగా స్థానిక పోలీస్ అధికారులకు తెలియపరచాలి. ఊరేగింపులో పది వాహనాలకు మించి ఉపయోగించరాదు.ఊరేగింపులో డీజేలు, మందు గుండు సామాగ్రిని ఉపయోగించరాదు. అభ్యర్థులు తమ సానుభూతిపరులతో వచ్చే సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అవాంతరాలు కలిగించకుండా పోలీస్ వారికి సహకరించాలి. అభ్యర్థులు ప్రసంగిం చేటప్పుడు ఇతర అభ్యర్థుల, ఇతర పార్టీల వారి, ఇతర వర్గాల వారి మనోభావాలు దెబ్బ తినకుండా ప్రవర్తించవలెను. నామినేషన్ల దాఖలుకు రిటర్నింగ్ అధికారివద్దకు అభ్యర్థితో పాటు మరో 4గురు వ్యక్తులను మాత్రమే అనుమతించబడతారు. నామినే షన్ల దాఖలు సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాల యం పరిధిలో 100 మీటర్ల లోపులో అభ్యర్థికి చెందిన 3 వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుంది.

## నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం: ఆర్‌వో అరవ కుమార్



కొండపి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతాయని కొండపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆరవ కుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌వో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌వో మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 25 తేది వరకు కొండపి అసెంబ్లీ స్థానానికి సంబంధించి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. 26న పరిశీలన, 29/04/2024 మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ల ఉపసంహారణకు అవకాశం కల్పించిన్నట్లు చెప్పారు. పోటీ చేయు అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలు వివరించారు. 25 ఏళ్ళు నిండి ఉండాలని ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటే రాజీనామా అమోదింప చేసుకొని ఉండాలి. ఎటువంటి విద్య అర్హత అవసరం లేదు. పోటీ చేయు అభ్యర్థులు మంత్రి పదవి మినహా ఎలాంటి లాభదాయక పదవుల్లో ఉండకూడదు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఓటర్ అయ్యి ఉండాలి. ఎమ్మెల్యే అభ్యర్థి కి 10 వేల రూపాయలు, ఎంపి అభ్యర్థికి 25 వేల రూపాయులు సెక్యూరిటీ డిపాజిట్‌గా చెలించాలన్నారు. ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థి సగం అంటే 50 శాతం చెల్లిస్తే సరిపోతుంది అన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో నామినేషన్‌లు స్వీకరించబడవు అన్నారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థి మూడు వాహనాల కంటే ఎక్కువ వినియోగించరాదు. 100 మీటర్ల అవతల ఉండాలి. నామినేషన్ కేంద్రంలోనికి అభ్యర్థితో కలిసి) 5 గురు మాత్రమే అనుమటించడం జరుగుతుం దన్నారు. ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగ కుండా పోలీస్‌లు పటీష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక భద్రతాధికారిగా అడిషనల్ ఎస్‌పి క్రైమ్ శ్రీధర్‌ని నియమించిన్నట్లు ఆర్‌వో తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఆర్‌వో కిరణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో పేదల అభివృద్ధి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతోనే పేదల అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందని బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం బింగినపల్లి గ్రామంలోని 283 బూత్‌లో వారు ప్రతి ఇంటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ పథకాల ద్వారా పేద ప్రజలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతారని వారు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బింగినపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, నాయకులు సన్నె బోయిన మాలకొండయ్య , బింగినపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు నూకసాని శ్రీనివాసులు, నీటి సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ నూకసాని వెంకటేశ్వర్లు, పొందూరి కోటిరెడ్డి, నూకసాని నరసింహం, నూకసాని శివ కోటయ్య, చప్పిడి చంద్రశేఖర్, మక్కే రఘు, అల్లడి ఏడుకొండలు, మంచు మాలకొండయ్య, పొనుగోటి గోవిందు, చప్పిడి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో దద్దాల సతీమణి మంజు భార్గవి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని హుస్సేన్ పురం పంచాయతీ పెరుగు పల్లి పరిధిలోని గ్రామాలలో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు రానున్న ఎన్నికల్లో జగన్ అన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే సంక్షేమ పాలన కొనసాగుతుందని ప్రజలందరికీ నేరుగా పథకాల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కాబట్టి ప్రజలందరూ జగనన్నకు అండగా నిలవాలని ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్‌కు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు ప్రచారంలో ఆమెకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ సాధించిన కనిగిరి వాసి రతన్‌కుమార్



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి వాస్తవ్యులైన వంగిపురం రతన్ కుమార్ బుధవారం సివిల్స్ ఫలితాలు విడుదల్లో ఇతను ఆల్ ఇండియాలో 504 ర్యాంకు సాధించారని పట్ల కనిగిరి నియోజకవర్గం సర్పంచ్ సంగ అధ్యక్షుడు తాతపూడి సురేష్ బాబు అతని ప్రత్యేకత అభినందనలు తెలిపారు. కనిగిరి ప్రాంతానికి చెందిన ఇతనికి రావడం నియోజకవర్గం ప్రజలు హర్షం వెలబుచ్చారు.

## వెదుళ్లచెరువు గ్రామంలో ఎన్నికల ప్రచారం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజక వర్గ టీడీపీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్యామల కాశి రెడ్డి ఆధ్వర్యంలో వెదుళ్లచెరువు గ్రామంలో సూపర్ 6 పథకాల గురించి, ఉగ్ర నరసింహా రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్న గ్రామస్థాయి, మండల నాయకులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బీరం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నయనానందం శ్రీసీతారాముల కళ్యాణం



దొనకొండ, న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని రామాలయాలను శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరణ చేసి శ్రీసీతారామ కళ్యాణోత్సవాన్ని వేదమంత్రాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల చేసి కళ్యాణ మహొత్సవాన్ని తిలకించారు. దేవాలయాలకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దొనకొండ నాలుగు రోడ్ల కూడళ్లలోని ఆనందాశ్రమంలో వెలసి ఉన్న ఆంజనేయ సమేత సీతారామ లక్ష్మణులకు ఆలయ ధర్మకర్త బైరవనంద స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆనందాశ్రమం నుండి విజయ్ ఆంజనేయ స్వామి దేవాలయం వరకు నగర సంకీర్తన శోభాయాత్ర నిర్వహించారు.



## ఘనంగా శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా డాక్టర్ జె.వి.నారా యణ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి తనయులు మాగుంట రాఘవరెడ్డి దంప తులు, గిద్దలూరు టిడిపి ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు డాక్టర్ జె.వి.నారాయణ కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని సీతారాముల కళ్యాణం నిర్వహించారు.



## శ్రీరామనవమి వేడుకల్లో వేమిరెడ్డి, ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: తీరప్రాంత గ్రామాల ప్రజలు తన పట్ల చూపిస్తున్న అభిమానానికి ఎంతో సంతోషంగా ఉందని, ఎంపీగా గెలిచిన తర్వాత ఈ గ్రామాల అభివృద్ధికి శాయశక్తులా కృషిచేసి ఋణం తీర్చుకుంటానని టిడిపి, జనసేన, బిజెపి కూటమి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెదపట్టపుపాలెం, రెడ్డిపాలెం పల్లెపాలెం, చాకిచర్ల, శ్రీశ్రీ నగర్‌లో బుధవారం జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కందుకూరు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావుతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుచోట్ల మాట్లాడారు.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి అడుగు పెట్టానని చెప్పారు. ఎంపీ స్థానంలో ఉంటే నిధులు ఎక్కువగా అందుబాటులో ఉంటాయని, ఆ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేసే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, తెలుగు దేశం పార్టీ ఎన్డీఏలో చేరటం సరైనదేన్నారు. ఎంపీ అభ్యర్థి రూపంలో మనకు మంచి వ్యక్తి వచ్చారని, మీరందరూ తనకు, ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అక్రమాల ఘనుడు విజయసాయిరెడ్డి, కనిగిరి ప్రజల తిరస్కరణకు గురైన బుర్రా మధుసూదన్ యాదవ్‌లకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అంతకుముందు నెల్లూరు నుంచి వస్తూ మధ్యలో గుడ్లూరు మండలం తెట్టు దగ్గర వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. అక్కడ వారందరితో కలిసి రోడ్డు పక్కన టీ తాగుతూ కొద్దిసేపు ముచ్చటించారు.



## యానాదులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే మా మద్దతు

ఒంగోలు, మేజర్‌న్యూస్: మైదాన ప్రాంత గిరిజన యానాదులకు యానాది కార్పొరేషన్‌తో పాటుగా చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే వారికి తమ మద్దతు ఉంటుందని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి అన్నారు. నగరంలోని గిరిజన సంక్షేమ భవనంలో యానాది సంఘాల మహాకూటమి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటపతి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటినప్పటికీ గిరిజన యానాదులు బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులను పట్టించుకున్నంతగా మైదాన ప్రాంత గిరిజనులను పట్టించుకోవడంలేదని ప్రభుత్వాలు మమ్మల్ని విస్మరిస్తున్నాయని అన్నారు. మైదాన ప్రాంత యానాది గిరిజనులు 14 లక్షల మంది ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నారని అందులో 10 లక్షల మంది ఓటర్లు ఉన్నారని వారు గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారని తమకు మాత్రం అవకాశాలు కల్పించడంలో పూర్తిగా రాజకీయ పార్టీలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర నాయకులు ఏలూరు శ్రీనివాసులు, చేవూరు వెంకటరమణమ్మ, కొత్తపట్నం జడ్పిటిసి సభ్యురాలు చెలంచర్ల తిరుపతమ్మ, ఇల్లా సుజాత, చలంచర్ల ప్రసాదు, సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి పార్టీ నుంచి వైసీపీలోకి చేరికలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్:మండలంలోకి చాకిచర్ల పంచాయతీలోని సుబ్బరాయుడు సత్రం గ్రామ ఎస్సీ కాలనీవాసులు తెలుగుదేశం పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ సమక్షంలో బుధవారం వైసిపి పార్టీలో చేరారు. చింతగుంట నరసింహ, చింతకుంట నారాయణమ్మ, చింతగుంట వరలక్ష్మి, ఎండ్లూరి శాంతి కుమారి, చింతగుంట గోవిందు, సందిపోగు నాగేష్, ఓరుకుంట్ల శ్రీను, చింతగుంట శీను, ఎండ్లూరి గణేషు తదితరులు వైసీపీలో చేరారు. ఎస్సీల సంక్షేమం అభివృద్ధికి పాటు పడుతున్న జగనన్న పరిపాలన నచ్చి, బలహీన వర్గాల అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ని మెచ్చి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ జగనన్న మాట మీద మీకు సేవ చేయటానికి సేవకుడుగా మీ ముందుకు వచ్చానని మీ అభివృద్ధి సంక్షేమం బాధ్యత నాదని పార్టీలో అందరికీ తగిన ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అనంతరం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానంలో ఉచిత పానకం పంపిణీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానం నందు బుధవారం శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఉచిత పానకం పంపిణీ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు ఓ.వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ముందు శ్రీ వేణుగోపాల స్వామికి వడపప్పు, పానకం నైవేద్యం, ప్రసాదాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు, గిద్దలూరు పట్టణ ప్రజలకు ఉచిత పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఓ.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి చల్లా రమేష్, ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య, ట్రెజరర్ బాల గురవయ్య, గౌరవ సలహాదారులు నంద్యాల శ్రీనివాసులు, డాక్టర్ వేణుగోపాల్, యం.గురు ప్రసాద్, దారం గురవయ్య, యూత్ కమిటీ సభ్యులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, శ్రీనివాసులు, ఉమామహేశ్వర్, బొంతా శ్రీనివాసులు, చల్లా రాజ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా అభ్యర్థులను గెలిపించుకుందాం

### - చప్పిడి వెంగళరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు బుధవారం మధ్యాహ్నం 1గం. కు ఒంగోలు అంబేద్కర్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఐక్య వేదిక ఆధ్వర్యంలో రూపొందిన సామాజిక న్యాయం. జగనన్నకే సాధ్యం కరపత్రం ఆవిష్కరణ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం వెంగళరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని విభజించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను అంధకారంలో నెట్టి వేస్తే, చంద్ర బాబు 2020విజన్ పేరుతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడు అని అన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో జగనన్న రాత్రింబవళ్ళు పాదయాత్రల ద్వారా రాష్ట్ర ప్రజలను చైతన్య పరచి రాక్షస పాలన ను ప్రారద్రోలి రాష్ట్ర ప్రజలను విముక్తులను చేసి, ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రోజు నుండే రాష్ట్ర పేద కుటుంబాలకు సహాయకులుగా వుంటూ, పేద వర్గాల వారిని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కాపాడుకుంటూ వుండగా, నేడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని మోడీ కుట్రలు పన్ని అందుకు 400ఎంపీల



మద్దతు కావలసి ఉండగా అందుకు తెలుగు దేశం, జనసేనలతో కూటమి కట్టి దళిత, గిరిజన, బహుజన, ముస్లిం క్రిష్టియన్‌లకు చేసింది ఏమీ లేకపోయినా మరచి, నిస్సిగ్గుగా అధికార దాహంతో మోసపూరిత వాగ్దానాలతో మన ముందుకు ఓట్ల కోసం వస్తున్న చంద్ర బాబు కూటమి, మరియు సవతి తల్లి ప్రేమ వల్లిస్తున్న కాంగ్రెస్ కూటముల ను ఓటు ద్వారా వోడించి.. జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకొని అంబేద్కర్ రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకుందామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఐక్యవేదిక నాయకులు చవల సురేష్, పైనం నాగరాజు, వద్దిముక్కల సురేష్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి భారీ చేరికలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొమ్ముమూరు పంచాయతీ పరిధిలోని వేములపాడు గ్రామానికి చెందిన సంగనా శివారెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సోదరుడు కుందురు కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కృష్ణ మోహన్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.



## కరణం వెంకటేష్‌కు సంపూర్ణ మద్దతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకు పలువురు థామస్‌పేట వాసులు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. స్థానిక థామస్‌పేటకు చెందిన కుటుంబాల వారు కరణం వెంకేటష్‌బాబును బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని, తమ



మద్దుతును ప్రకటించారు. దాసరి రూపసుమ ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాల వారు బీఎస్పీ పార్టీకి చెందిన కుటుంబాలవారు వైసీపీలోకి చేరి, కరణం వెంకటేష్‌బాబు విజయానికి తమ వంతు పూర్తి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులున్నారు.



## సీతారాముల కళ్యాణంలో శ్రీలత

చీరాల, మేజర్‌న్యూస్: మదన గోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆలయ కార్యనిర్వాహణాధికారిని శ్రీలత ఆధ్వర్యం లో వైభవంగా నిర్వహించారు. స్థానిక పేరాలలో వేంచేసి ఉన్న మదన గోపాల స్వామి ఆలయంలో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా ఆలయ ఫౌండర్ ట్రస్టు దంపతులచే సీతా రాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహ ణాధికారిని శ్రీలత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. అనంతరం భక్తులు వడపొప్పు, పానకం అంద జేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

అద్దంకి, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలతో పాటు అద్దంకి నియోజకవర్గంలోనూ నోటిఫికేషన్ మరియు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం గురువారం ప్రారంభం కానున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి టీవీ సునీల్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు (సెలవు రోజులు మినహా) వారం రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన నాటి నుంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. కార్యాలయం పనిచేసే రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ పత్రాలు స్వీకరిస్తామన్నారు. నామినేషన్ పత్రాల దాఖలు సమయంలో అభ్యర్థి ప్రతిజ్ఞ చేయాల్సి ఉన్న నేపథ్యంలో అభ్యర్థి తప్పక హాజరు కావాలన్నారు. ఆ సమయంలో అభ్యర్థితో పాటు నలుగురు మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. 26వ తేదీన నామినేషన్ పత్రాలు పరిశీలన చేసి మధ్యాహ్నం 3 గంటలకు వాటి వివరాలు వెల్లడిస్తామన్నారు. అనంతరం 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు కూడా పోటీ చేసిన అభ్యర్థి తప్పక హాజరు కావాలన్నారు. 29వ తేదీ సాయంత్రం 3 గంటల తర్వాత పోటీలో మిగిలిన వారి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.



## చీమకుర్తిలో వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌ః చీమకుర్తి పట్టణంలోని పల్లపోతువారి వీధిలో గల సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామదండు కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) అర్చకులు పరాంకుశం సాయి కృష్ణమాచార్య భట్టర్ మరియు శ్రీనివాసమూర్తి పర్యవేక్షణలో శ్రీ వైఖానస ఆగమొక్త శాస్త్ర ప్రకారము విశ్వక్సేన పూజతో ప్రారంభించి సీతారామకళ్యాణాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. సాయంత్రం భక్తిగాన కచేరి మరియు ఊంజల్ సేవలు నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. శ్రీరామదండు భక్త బృందం ప్రసాద వినియోగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



– నెహ్రూనగర్‌లో...

స్థానిక నెహ్రూ నగర్‌లోని కోదండరామస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ 2016లో స్వామి వారి ప్రతిష్టామహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, అప్పటి నుంచి ప్రతి ఏటా శ్రీరామనవమి ఎంతో వైభవోపేతంగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం వేదవతి భగవదారిని మధుర గాయని గారిచే సీతారామస్వామి కళ్యాణ హరికథ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టాలిన్‌కు గౌరీ అమర్నాధ్ పరామర్శ



చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి ఎంఎం కొండయ్య తనయుడు అయిన యువనేత యం గౌరీ అమర్నాద్ టిడిపి సీనియర్ నాయకులు మాజి కౌన్సిలర్ కూరపాటి స్టాలిన్‌ను పరామర్శించారు. స్థానిక మున్సిపాలిటీ పరిధి లో నివాసముంటున్న కూరపాటి స్టాలిన్ సతీమణి కూరపాటి సుజాతమ్మ బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న యం గౌరీ అమర్నాధ్ స్టాలిన్ నివాస గృహానికి విచ్చేసి సుజాతమ్మ పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం స్టాలిన్‌ను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, స్టాలిన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాలిన్‌కు బలరాం–వెంకటేష్‌లు పరామర్శ



చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబులు మాజి కౌన్సిలర్ కూరపాటి స్టాలిన్‌ను పరామర్శించారు. మాజి కౌన్సిలర్ కూరపాటి స్టాలిన్ సతీమణి కూరపాటి సుజాతమ్మ బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న కరణం బలరాం, కరణం వెంకటేష్‌బాలు స్టాలిన్ నివాస గృహానికి విచ్చేసి సుజాతమ్మ పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం స్టాలిన్‌ను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జి, కో ఆప్షన్ సభ్యులు వివిధ హోదాల్లో ఉన్న వైసీపీ నాయకులు, స్టాలిన్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులున్నారు.

## టిడిపి వైపే ప్రజలు చూపు

### – టిడిపిలోకి రోజు రోజుకు పెరుగుతున్న చేరికలు

### – గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలు చూపు టిడిపి వైపేనని వైసీపీని ఓడించాటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు మండలంలోని ఉమా మహేశ్వర పురం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపిలో చేరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. దీన్ని బట్టే అర్థం అవుతుందని వైకాపా ప్రభుత్వం మీద ఎంత వ్యతిరేకత ఉందొనని అన్నారు. టిడిపిలోకి ప్రతి రోజు వందలాది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అన్నారు. వారిని గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ లలిత్ సాగర్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం





టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు గ్రామం లోని షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీరామనవమి మహా పర్వదిన సందర్భంగా బుధవారం దేవాలయ నిర్వాహకులు దివి హరిబాబు, నార్ని సతీష్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. తొలుత సాయినాధునికి ప్రత్యేక అభిషేకంలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణం కార్యక్రమం దేవాలయ వేద పండితులు స్వర్ణ శివరామకృష్ణ శర్మ, కిరణ్ శర్మ ఇరువురు సాంప్రదాయ బద్ధంగా, వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మండలంలోని పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవసులై భక్తితో పులకించిపోయారు. ఈ సందర్భంగా దేవాలయంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పురాతన సాంప్రదాయ బద్ధంగా గంధోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా షిరిడి సాయిబాబా మందిరంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరుగుతూ ఉండటంతో మండలంలోని ఆలకూరపాడు షిరిడి సాయిబాబా మందిరం ప్రత్యేకత సంతరించుకోవడంతో దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ జిల్లా నలుమూలల సాయినాధులు భక్తులు ఆలకూరపాడులోని షిరిడి సాయినాధుడిని దర్శించుకోవడం విశేషం.

## వైసీపీ కార్యాలయంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో బుధ వారం ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు జరిగినవి. ఈ వేడుకలను మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టి.శేషిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు, ఎం.బాబు, బి.వెంకటరావు, కే.వెంకటసుబ్బయ్య, ఎస్కే షరీఫ్, నంద్యాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి నగర్‌లో వైకాపా నేతల ఎన్నికల ప్రచారం



మార్టూరు, మేజర్‌న్యూస్: గొట్టిపాటి నగర్‌లో మార్టూరు వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ అమూల్యమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నందిగాం సురేష్‌ని, పర్చూరు ఎమ్మెల్యే అభ్యర్థి యడం బాలాజిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేషా వలి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డం మస్తాన్వలి, అట్లూరి సుగంధ్రరరావు బాబూ నాయక్, రాజా నాయక్, ఖాసీం, రఫీ, మైలా చిన్న నాగేశ్వరావు, సుబ్బయ్య, డాన్ మస్తాన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గొట్టిపాటి' నామినేషన్ కు తరలి రండి

### అద్దంకి పట్టణంలో తెదేపా శ్రేణుల ఇంటింటి ప్రచారం



అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ కార్యక్రమం ఈనెల 19వ తేదీన జరగనున్న నేపథ్యంలో అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణంలోని పలు వార్డులలో తెదేపా శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టణంలోని రెండవ వార్డులో సంధిరెడ్డి శ్రీనివాసరావు, బొడ్డపాటి రవిబాబు ఆధ్వర్యంలోనూ, నాలుగో వార్డ్ లో కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో, ఐదో వార్డులో పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వడ్డవలి పూర్ణచంద్రరావు, గార్లపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలోను, 15వ వార్డులో కౌన్సిలర్ అంకం తేజస్విని ఆధ్వర్యంలోనూ 17 వ వార్డు లోను తెదేపా నేతలు ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమలుపరిచే పథకాలను వివరిస్తూ ఈనెల 19వ తేదీన జరగనున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ కార్యక్రమానికి తరలి రావాల్సిందిగా కోరారు. 15వ వార్డులో జరిగిన కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ తో పాటు 12వ వార్డ్ కౌన్సిలర్ అత్తులురి రమేష్, అంకం నాగరాజు, చుండూరి మురళి సుధాకర్, రంగిశెట్టి సాంబశివరావు(లహరి), గట్టుపల్లి రామారావు, భాజపా నాయకులు కాలేషా, కొత్తమాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలో ఎంఎం కొండయ్య



చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని బోయినవారిపాలెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి చలువ పందిరిలో సీతారాముని కళ్యాణ మహోత్సవం నిర్వహించగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు నియోజకవర్గ ప్రజల పేరిట మరియు ఎంఎం కొండయ్య గోత్ర నామల పేరిట ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులున్నారు.

## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం



మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు పచ్చవ అరుణ్ కుమార్, అనూష దంపతులు వారి కుమారుడు పచ్చవ త్రివేద్ పుట్టినరోజు, శ్రీరామనవమి సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వాణిజ్య ఉపాధ్యక్షులు దురిశాల రామకృష్ణ, దాసం అశోక్ వైస్ ఎంపీపీ, తుమ్మల వెంకట్రావు పర్చూరు నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు, శ్రీను నాయక్, ఆశ్రమ నిర్వాహకుడు తన్నీరు శివ రాజేష్ పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివరాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## దేవరపాలెంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన యువకులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌ః చీమకుర్తి మండలంలోని దేవరపాలెం గ్రామంలో క్రిష్టియన్ కాలనీకి చెందిన యువకులు యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ దాసరి రవి ఆధ్వర్యంలో సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్‌పార్టీ



అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి విజేష్ రాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాహుల్ గాంధీ నాయకత్వము మరియు పిసిసి అధ్యక్షురాలు షర్మిల గారి నాయకత్వంలో మరెన్నో కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్‌పార్టీని బలపరచాలని కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటైన అయిన దేవరపాలెం గ్రామం భవిష్యత్తులో కూడా కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలబడాలని, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, కావున తనకు మద్దతు తెలపాలని పాలపర్తి విజేష్ రాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో మంద రమేష్, పాలపర్తి చిన్న కోటేష్, మల్లవరం స్టీఫెన్, మంద జాను, పి. చిన్న ఏసేబు, ఎస్.ఎన్.పాడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుత్తి రాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు

పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.జాగర్లమూడివారిపాలెం ఎస్సీ కాలనీ నుండి 10 కుటుంబాలు ముప్పారం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలగ తోటి వెంకటేశ్వర్లు,పంచాయతీ వార్డ్ నెంబర్,పూర్ణ పంచాయతీ వార్డు నెంబర్,తెలగ తోటి సురేష్,తెలగతోటి అబ్రహం,తిరుమల రామాంజనేయులు,తెలగ తోటి అదృష్టం ,బొమ్మల కాంతారావు ,జక్కుల శ్రీనివాసరావు ,బత్తుల నాగేశ్వరరావు లు వైసిపిని వీడి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు . వారందరికీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో నూతనంగా చేరిన సభ్యులు మాట్లాడుతూ మరలా ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలగ తోటి రాధాకృష్ణ, అల్లం నేని స్వామి తదితరులున్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్న్యూస్: కందుకూరు పట్టణంలోని 28వ వార్డు బలిజిపాలెం లో శ్రీరామనవమి పండగ సందర్భంగా జరిగిన శ్రీ సీతారామ స్వామి కళ్యాణ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ టిడిపి జనసేన



బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు పాలంకి ప్రసాద్, మేడా నరసింహారావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, శిగా శ్రీను, శిగా రమేష్, ఆకుల నారాయణ, దారం విజయ్ కుమార్ జనసేన రూరల్



మండల అధ్యక్షులు గోకరాజు మదన్, పంది వంశీ, శిగా తిరుపాలు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

**మోపాడులో.....**

శ్రీరామనవమి సందర్భంగా కందుకూరు మండలం మోపాడు గ్రామంలో శ్రీ సీతారాముల వారిని దర్శించుకుని నాగేశ్వరరావు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు రావుల రవి, తన్నీరు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## దర్శి అభివృద్ధిపై గొట్టిపాటి లక్ష్మి కరపత్రాలు ఆవిష్కరణ

దర్శి, మేజర్న్యూస్: దర్శి నియోజకవర్గం ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి నియోజకవర్గం అభివృద్ధిపై కరపత్రంను ఆవిష్కరించారు. దర్శి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిభర్త డాక్టర్ లలిత్ సాగర్ నివాసంలో శ్రీమరానవమి శుభాకాంక్షలు తెలియజేసి దర్శిలో అభివృద్ధికి సంబంధించి కరపత్రాలను లక్ష్మి చేతుల మీదుగా షేక్ అల్లాబక్షు ఆవిష్కరణ చేయించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నీపూడి, స్టీవెన్, సారెడ్డి శ్రీను, కనకం శ్రీను, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమల్లో వైకాపా ప్రభుత్వం ముందంజ

## మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన అన్నా రాంబాబు







పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అమలులో వైకాపా ప్రభుత్వం ముందుంజలో ఉందని ఆ దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మార్కాపురం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని అన్నవరం ,కొత్తపాలెం ,బుచ్చనపాలెం ఎస్సీ కాలనీ, తలమల్ల ఉప్పలపాడు ,ఏలూరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తనను ,ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన అన్నా వెంకట రాంబాబుకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అన్నవరం గ్రామంలో మాదాలవారిపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, కొత్తపులి అంజిరెడ్డి , బుచ్చనపాలం ఎస్సీ కాలనీలో రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి లు గజ మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,,శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మధు చెరువు కంకణాల రమేష్,మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు తాతా సత్యనారాయణ,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,మందలపు శ్రీనివాస్ రెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, కలశం అంజిరెడ్డి, మైనార్టీ నాయకులుముల్లా జాకీర్ , ఎస్సీ సెల్ నాయకులు మల్లెల యోబు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికూటమి అభ్యర్థుల గెలుపుకు ఎంఆర్పిఎస్ ప్రచారం

ఉలవపాడు, మేజర్న్యూస్: కందుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఎంఆర్పిఎస్ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ పిలుపునిచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం ఉలవపాడు మండలంలోని అలగాయపాలెం గ్రామం కరేడు గ్రామంలో ఇంటింటికి తిరిగి నాగేశ్వరరావు గెలిపించాలని ప్రచారం చేశారు.షెడ్యూల్ కులాల వర్గీకరణ పరిష్కారం కావాలన్నా , మాదిగల జీవితాల్లో వెలుగులు నింపాలంటే చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రావాలన్నారు. చంద్రబాబు నాయుడు గెలుపు మాదిగల గెలుపుగా చూడాలని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో వర్గీకరణ జరిగిన కాలంలో మాదిగ జాతికి 23 వేల ఉద్యోగులు రావడం జరిగిందన్నారు. అలాగే చదువుకుంటున్న విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కూడా రావడం జరిగిందని అన్నారు. వర్గీకరణ



ఉంటేనే మాదిగ జాతికి మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతాన్నారు. మాదిగ జాతిని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ నాయకులు రావినూతల ముత్తు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కిట్టు మాదిగ, రావినూతల ఆశీర్వాదం మాదిగ ,రవి మాదిగ , చిన్న మాదిగ, కర్రేడు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఏలియ మాదిగ,శ్రీనివాసరావు మాదిగ , గోపాల్ మాదిగ, చిన్న మాదిగ , గడ్డం నవీన్ మాదిగ , కోటేశ్వరావు మాదిగ , శివరాం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతు పలికిన నాయిబ్రాహ్మణులు

కందుకూరు, మేజర్న్యూస్: ఆత్మీయ సమావేశంలో నాయిబ్రాహ్మణులు కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వానికి జైకొటా ్టరు. మంగళవారంరాత్రి పట్టణంలోని త్యాగరాజస్వామిగుడి ప్రాంగణంలో నాయి బ్రాహ్మణుల ఆత్మీయసమావేశం జరిగింది. నాగేశ్వరరావుపై అంతులేని





అభిమానం చూపిస్తూ, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కరించేలా కృషి చేస్తానని నాగేశ్వరరావు హామి ఇచ్చారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నైన తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం కళాకారులతో నాదస్వర కచేరి నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను, సీనియర్ నాయకులు చుండి అక్కయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వినుకొండ సుబ్రహ్మణ్యం, నాయి బ్రాహ్మణ సాధికారిక సమితి అధ్యక్షులు వైద్యం శాంతారాం, సమితి సభ్యులు నాదెళ్ల మధు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి ఈదర శ్రీనివాసులు, బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెల్లూరు చిన్న వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణాదుల వెంకటేశ్వర్లు, ఆర్ఎంపీల సంఘం పట్టణ అధ్యక్షులు స్వర్ణ తిరుమలరావు, పార్టీ నాయకులు కాండ్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

## పాములపల్లె గ్రామంలో పుష్పలీల ఎన్నికల ప్రచారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లె గ్రామంలో అభ్యర్థి అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ జనసేన బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించారు. ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# 29వ డివిజన్‌లో 'డిజే' గ్రాండ్ ఎంట్రీ

### ఇంటింటా ఎన్నికల ప్రచారం

### టిడిపికి పట్టం కట్టాలని దామచర్ల పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 29వ డివిజన్‌లో డిజే గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని కొణిజేడు బస్టాండ్ వద్ద గజమాలతో ఎన్డీయే కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కు గజ మాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టిచంద్ర, పెద్దిశెట్టి వరలక్ష్మి ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో దామచర్ల మాట్లాడారు. రాబోయే ఎన్డీయే ప్రభుత్వంలో పేద ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా పూర్ టు రిచ్ పథకాన్ని అమలు చేసి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, పింఛను 4000 కి పెంచడం వంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి దేశంలోని మహా నగరాల జాబితాలోకి రాజధానిని తీసుకెళ్ళి గల సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడని అన్నారు. ఒంగోలు అభివృద్ధి, నిరంతరం సమస్యల పరిస్కారం కోసం మీ తరపున పోరాడుతానని ఈసందర్భంగా జనార్ధన తెలియజేశారు. వచ్చే ఎలక్షన్స్‌లో ప్రజలందరూ మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, రాయపాటి అజయ్, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, కొఠారి నాగేశ్వరావు, డివిజన్ అధ్యక్షులు దాయినేని ధర్మ, పోతాంశెట్టి దుర్గా తదితరులు పాల్గొన్నారు.









## అట్టహాసంగా షేక్ రియాజ్ జన్మదిన వేడుకలు

**జనసేన, టిడిపి కార్యాలయంలో బర్తడే సంబరాలు**

**దామచర్ల దంపతుల సమక్షంలో కేక్ కటింగ్, అన్నదానం ప్రారంభం**

**ఒంగోలులో పలు చోట్ల సేవా కార్యక్రమాలు**

**రియాజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన దామచర్ల, టిడిపి, బిజెపి, జనసేన నేతలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ జన్మదిన వేడుకలు ఒంగోలులో అట్టహాసంగా జరిగాయి. జిల్లా ప్రధాన కార్యాలయంలో బర్తడే సంబరాలు అంబరాన్నంటాయి. జనసేన నాయకులు, సైనికుల మధ్య కేక్ కట్ చేసిన రియాజ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ దంపతుల సమక్షంలో రియాజ్ బర్తడే సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా రియాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలులో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. భవన కార్మికులకు, దివ్యాంగులకు భోజన సదుపాయం కల్పించారు. ఒంగోలులోని పలు డివిజన్లలో జన్మదిన వేడుకలు జరిగాయి. టిడిపి, జనసేన, బిజేపి నేతలు, కార్యకర్తలు రియాజ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈవేడుకల్లో ప్రకాశం జిల్లా జనసేన జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శులు దండే అనిల్, ఆర్ కె నాయుడు ముత్యాల, పల్ల ప్రమీల, మరియు ఒంగోలు నగర జనసేన కమిటీ సభ్యులు, డివిజన్ సభ్యులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, టిడిపి, జనసేన నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.







# రాములోరి కల్యాణం...కమణీయం

### ఒంగోలులో పలు చోట్ల వేడుకల్లో దామచర్ల దంపతులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో శ్రీరామ నవమి వేడుకల్లో అత్యంత వైభవంగా జరిగాయి. సీతారాముల వారి కల్యాణం కనులపండువగా జరిగింది. పలుచోట్ల జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఆయన సతీమణి నాగసత్యలత, వారి కుమార్తె, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నుండి 36 డివిజన్‌లోని నిర్మల్‌పార్క్ వద్ద శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. అనం తరం 46వ డివిజన్‌లోని లంబాడి డొంక వద్ద శ్రీరామనవమి పాల్గొన్నారు. అక్కడ నుండి 48వ డివిజన్‌లోని సత్యనారాయణపురం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. తదుపరి 24వ డివిజన్ పరిధిలోని బండ్లమిట్ట వద్ద జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ నుండి 29వ డివిజన్‌లోని కొనిజేడు బస్ స్టాండ్ వద్ద శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.





## ఒంగోలు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నేడు గురువారం ఒంగోలుకు రానున్నారు. ఉదయం 11 గంటలకు నగరంలోని రామ్ నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 6 గంటలకు మార్కాపురం నియోజకవర్గం, పొదిలి మండలం, ఉప్పలపాడు గ్రామంలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డితో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొంటారు. 19వ తేదీన యర్రగొండపాలెంలో తెలుగు దేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం మార్కాపురంలో తెలుగు దేశం పార్టీ, బిజేపి, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో పాల్గొంటారు. 20వ తేదీన ఉదయం 10.30కి మార్కాపురం రూరల్ మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు తర్లుపాడు మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 9 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

21వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30కి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 7.30కి మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో తెలియజేశారు.

# టంగుటూరు గడ్డ... టిడిపి అడ్డ

## - నార్త్ బిసి కాలనీలో టిడిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులో బుధవారం మండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నార్త్ బీసీ



కాలనీలో ఇంటింటికి శంఖారావం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నార్త్ బీసీ కాలనీ ప్రజలు నాయకులకు ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు కామని విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ



చదవడం చంద్రశేఖర్ నార్త్ బీసీ కాలనీ ప్రజలతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు బీసీలకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బీసీల ఆర్థిక ఎదుగుదల కృషి చేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బీసీలకు అందుకుండా తొలగించి వారిని ఆర్థికంగా ఎదగకుండా చేస్తున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలకు రుణాలు ఇచ్చిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని తెలిపారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీ లోని చెప్పుకునే ముఖ్యమంత్రి జగన్ వారికి చేసింది ఏమీ లేదని బీసీలకు గుర్తు చేశారు. టంగుటూరు గడ్డంటె అది టిడిపి ప్రారంభం నుండి టిడిపి అడ్డాగా నేటికీ కొనసాగుతుందని, ఎన్ని పార్టీలు వచ్చినా, ఎన్ని డబ్బులు వెద జల్లిన, మద్యం వేరులై పారిన టంగుటూరు గడ్డ టిడిపి అడ్డాగా నిలిచిపోవడం ఖాయమని తెలిపారు. గ్రామ పంచాయతీకి తాము చేస్తున్న అభివృద్ధి పనులను గూర్చి గుర్తు చేసుకుని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో కొండెపి ఎమ్మెల్యేగా డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యునిగా మా గుంట శ్రీనివాసుల రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నాయకులు కామని విజయ్ కుమార్, బెల్లం జయంత్ బాబు, చదవాలి చంద్రశేఖర్ బీసీ కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిరాల మమత, నాయకులు మక్కిన కోటేశ్వరరావు, మహిళ నాయకురాలు తోకల భారతి, పలువురు ముస్లిం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భైరవకోనలో వైసీపీ అభ్యర్థి దద్దాల, ప్రముఖుల పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో బుధవారం కనిగిరి వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పలువురు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దద్దాల నాయకులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించి అభిషేకం కుంకుమార్చన పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధు రమణారెడ్డి ఆధ్వర్యంలో అర్చకుల బృందం నాయకులను దేవస్థానం శేషవస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దద్దాల నారాయణ, చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, జిల్లా సహకార



కేంద్రబ్యాంకు చైర్మన్ వైయం ప్రసాదరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, కనిగిరి జడ్పిటిసి యం.కస్తూరిరెడ్డి, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా వైసిపిటియుసి అధ్యక్షుడు మేకల బాలు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా ముస్లీంలు ఆదరించండి

**- ఇంటూరి నాగేశ్వరావుకు ఒక్క అవకాశం ఇవ్వండి**

**- మీ అన్నగా, తమ్ముడిగా మీలో ఒకడిగా అండగా ఉంటారు**

**- సౌజన్య ప్రచారానికి మద్దతు పలుకుతున్న పట్టణ వాసులు**

కందుకూరు, మేజర్‌న్యూస్: పేదల బాధలు ఆయనకు బాగా తెలుసు. చిన్నప్పటినుంచి కష్టపడుతూ ఎదిగిన వ్యక్తి. ముస్లీంలకు అన్నగా, తమ్ముడిగా మీ ఇంటి బిడ్డగా మీలో ఒకరిగా ఉంటారు. ముస్లీంలకు ఏ సమస్య వచ్చిన ఆయన ముందుంటారు.. ఎలాంటి అపోహలు వద్దు.. ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీకు ఎంతో మేలు జరుగుతుంది. నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలన్నది ఆయన ఆశయం. కందుకూరు పట్టణాన్ని గొప్పగా అభివృద్ధి చేయాలన్న ఆయన సంకల్పానికి మీరంతా మద్దతు ఇవ్వండి..... అని నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య కందుకూరు పట్టణంలో వాడవాడలా చేస్తున్న ప్రచారం తీరు అందరిని



నాగేశ్వరరావుకు మద్దతువైపు నడిపిస్తుంది...

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బుధవారం పట్టణంలోని 6వ వార్డు సురక్ష హాస్పిటల్ ప్రాంతంలో ప్రచారం చేశారు. ఆమె తన ప్రచారంలో ఒకవైపు జగన్మోహన్ రెడ్డి దుష్ట పరిపాలన, సామాన్యుడు బతకలేని పరిస్థితి, ఏమాత్రం అభివృద్ధి లేని ప్రజల దుస్థితి, రాజధాని లేని రాష్ట్రం... ఇలా ప్రతి విషయం గురించి అనర్ఘళంగా మాట్లాడుతూ, స్థానికులకు అర్థమయ్యేలా వివరించడంలో సౌజన్య సఫలమయ్యారు. అదే సందర్భంలో.. తెలుగుదేశం పార్టీకి ఎందుకు ఓటు వేయాలో, అన్ని వర్గాల కోసం చంద్రబాబు అమలు చేసిన ప్రణాళికలపై... గుక్కతిప్పుకోకుండా... అవతల వారిని ఒప్పించేలా.. సాగుతున్న ఆమె మాట తీరు, ముఖ్యంగా మహిళలను కట్టిపడేస్తోంది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో భవిష్యత్తుకు భరోసానిచ్చే గ్యారెంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తారని చెబుతూ అవన్నీ జరగాలంటే



చంద్రన్నను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టటమే మన లక్ష్యమని సౌజన్య చైతన్య స్ఫూర్తిని నింపుతున్నారు.

మనం వేయాల్సింది రెండు ఓట్లు. ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, రెండో ఓటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు వచ్చే నెల 13వ తేదీ జరగబోయే ఎన్నికల్లో వీరిద్దరికీ ఓట్లు వేసి గెలిపిస్తే, మీ కలలన్నీ నెరవేరుతాయి. రాబోయే ప్రభుత్వంలో సుఖ సంతోషాలతో ఉండొచ్చు అంటూ సౌజన్యప్రతి ఒక్కరిని వినయంతో ఓట్లు అభ్యర్థిస్తున్న వైనం తెలుగుదేశం పార్టీకి అన్ని విధాలా అనుకూలంగా మారిందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**సౌజన్యకు అండగా ముస్లీం మహిళలు...**

పట్టణంలోని 6వ వార్డు సురక్ష హాస్పిటల్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేయగా అందులో భాగంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయాన్ని కోరుతూ ఆమె స్థానిక ముస్లిం మహిళలతో కలిసి ప్రత్యేకంగా దువా చేశారు. ఇంటూరి నాగేశ్వరావును గెలిపిస్తే కందుకూరు పట్టణంలోని ముస్లీంలకు అన్నగా తమ్ముడిగా మీ ఇంటి బిడ్డగా ఉంటారని ఏ ముస్లీంకు సమస్య వచ్చిన ముందుంటారని అన్నారు. ముస్లీంలు చైతన్యవంతులని వారు మాట ఇస్తే చివరి వరకునిలబడుతారని కావున కందుకూరు పట్టణంలో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని నాగేశ్వరరావు భావిస్తున్నారని ఒక్కసారి ఆదరించాలని ఆమె కోరారు. సౌజన్యకు ముస్లీం మహిళలు అండగా నిలిచి మద్దతు పలికారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు, ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, స్థానికనాయకులు షేక్ దావూద్, నాయబ్, దర్బార్, మియా, సలామ్, ఖలీల్, చల్లా హరిబాబు, ఉమ్మడిశెట్టి రమేష్, దావూద్, ముస్తఫా, షౌకత్ అలీ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు రాజ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, పట్టణ కమిటీ మహిళలు పాల్గొన్నారు.

# టిడిపికి పట్టం కట్టండి

## - విస్తృత ఎన్నికల ప్రచారంలో బియన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దిపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబు హాజరయ్యారు. వైసీపీ వార్డ్ నెంబర్ నూనె శ్రీనివాసరావు, 21 కుటుంబాలు జనసేన పార్టీలోకి బి.ఎన్.విజయ్ కుమార్, కందుకూరి బాబు సమక్షంలో చేరారు. పెరిగిన ధరలతో జీవితాలు కష్టంగా ఉన్నాయని తెలియజేశారు. డ్రైనేజీ సమస్యలు,



పారిశుద్ధ్యం సమస్యలు ప్రస్తావించారు. వృద్ధులకి పెన్షన్ రూ.4వేలుకి పెంచి, పెంచిన పెన్షన్ ఏప్రిల్ నెల నుండి కలిపి ఒక్కసారిగా జూన్ నెలలో రూ.7వేలు అందిస్తామని తెలియపరిచారు. వికలాంగులకు రూ.6వేలు పెన్షన్, వాలంటీర్లకు రూ.10 వేల రూపాయలు జీతం, గౌరవప్రదమైన జీవితం, తెలుగుదేశం ధ్యేయం. నిత్యావసరాల ధరల నియంత్రణ, విద్యుత్ ధరల సవరణ, అభివృద్ధి -సంక్షేమం రెండింటిని సమానంగా పరుగులెత్తిస్తామని విజయ్ కుమార్ తెలియజేశారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. చంద్రన్న బీమా రూ.10 లక్షలకి పెంచడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, తరువాత తక్కువ ధరకు సరఫరా, ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరణ, మళ్ళీ అందరం బాగుండాలి అంటే తెలుగుదేశం రావాలి ,అభివృద్ధి కావాలి అంటే తెలుగుదేశం రావాలి అని



ప్రజలకి తెలియజేశారు.

వైసీపీ నుండి జనసేనలో 50 కుటుంబాలు చేరిక...........

మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడక స్వాములు, జనసేన నియోజకవర్గ్ ఇంచార్జి, కందుకూరి బాబు మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం, నవులూరు శివకృష్ణ, సుద్దపల్లి అనిల్, నాయుడు భానుచందర్, పాటిబండ్ల చెంచయ్య, కాకుమాను కోటి, దండే రామారావు, సుద్దపల్లి నరసింహ, కాకుమాను కోటి, దార్ల రామారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైసిపి జగన్నాటకానికి నిదర్శనం గులకరాయి డ్రామా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జగన్నాటకానికి నిదర్శనంగా కోడి కత్తి, గులకరాయి డ్రామాలు అని వైసిపి నాయకులు అసత్యఆరోపణలు మానుకోవాలని మండల టీడీపీ అధ్యక్షుడు



బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు అన్నారు. బుధవారం స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికల్లో ఓటమిఖాయమని తెలిసి సీఎం జగన్ కొత్తనాటకానికి తెరలేపి లబ్ధిపొందాలని చూస్తున్నారని అమాయకులైన వడ్డెరకులస్థులను కేసులో ఇరికించి ఇబ్బందులు పెడుతున్నారని అంతేకాకుండా రాష్ట్రంలో చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ బిజెపి నాయకుల సభలకు ప్రజలనుండి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఎన్నికల్లో సానుభూతితో గెలవాలని గత ఎన్నికల ముందు కోడికత్తిడ్రామా, ఇప్పుడు గులకరాయి డ్రామా ఆడుతున్నారని ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని వైసిపి నాయకులు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు దేవేండ్ల తిరపతయ్య, బత్తుల వెంకటాద్రి, తోట చిన్నా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే

- ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రశ్నించండి
- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి
- ఎమ్మెల్యే ఏలూరి గెలుపే లక్ష్యంగా పనిచేయండి - అరుణ
- ప్రభుత్వాన్ని మార్చగలిగే అధికారం ప్రజల చేతుల్లోనే
- జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విజయకుమార్

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలు,ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాలని ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం సాగించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి సోషల్ మీడియా వారియర్స్ తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించాల్సిన ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు పేదల రక్త మాంసాలను పీల్చి పిప్పిచేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. రాజధాని లేని రాష్ట్రం, గుంతల రోడ్లు, నీళు లేక బీడు భూములుగా మారిన పంట పొలాలు, కల్తీ మద్యం, ఉద్యోగుల వేతనాల పరిస్థితి ప్రపంచానికి తెలిసేలా చేయాలన్నారు. ఒక నాయకుడి పట్ల అభిమానం, ఒక నాయకుడి ముందు చూపు, ఒక నాయకుడి సహాయ సహకారాలతో రాష్ట్ర భవిష్యత్తు మారనుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకునేందుకు ప్రజల్లో అవగాహన చైతన్య నింపాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం సమాజ శ్రేయస్సు కోసం సమన్వయంతో పని చేయాలన్నారు రానున్న ఐదేళ్లలో 5000 మందికి





ఉపాధి కల్పించేలా కృషి చేస్తానన్నారు చివరి భూములకు సాగునీరు అందించేందుకు కాలువలు ఆధునికరణ యుద్ధ ప్రాతిపదికను చేపడతానని, వ్యవసాయంతో పాటు పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రచించినట్లు తెలిపారు.

**ఏలూరిని అఖండ మెజారిటీతో గెలిపించాలి...**

**- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ**

ఎమ్మెల్యే ఏలూరి అఖండ గెలుపు మెజారిటీనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. యూత్ పవర్ సోషల్ మీడియా పవర్ యువత చూపించాలన్నారు. సోషల్ మీడియా ఈ నెల రోజులు చేసే కష్టం రాష్ట్ర యువత భవిష్యత్తుకు ఫలితాన్ని ఇస్తుందన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి ప్రజా కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

**ప్రభుత్వాన్ని మార్చగలిగే అధికారం ప్రజల చేతుల్లో... విజయ్ కుమార్**

ప్రభుత్వాన్ని మార్చగలిగే అధికారం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. ప్రస్తుతం ఆ సమయం వచ్చిందని ప్రతి ఒక్కరు ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ఐదేళ్లు వ్యవస్థలను అడ్డం పెట్టుకొని విధ్వంసం చేసి రాష్ట్రాన్ని సదాపాతాలను రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. చంద్రబాబు ముందుచూపుతో అమరావతి రాజధాని నిర్మించేలా శ్రీకారం చుట్టారన్నారు కానీ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని మండిపడ్డారు.

## రాష్ట్ర భవిష్యత్తుపై తెలుగుదేశంలోకి రండి

- తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి
- ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన ఇంకొల్లు ఎంపీటీసీ అయిషా బుడే
- ఇంకొల్లు కృష్ణానగర్‌కు చెందిన 10 కుటుంబాలు చేరిక
- చెరుకూరుకు చెందిన ముస్లిం యువత
- టిడిపి తీర్థం పుచ్చుకున్న గర్నెపూడి నేతలు





ఇంకొల్లు, మేజర్‌న్యూస్: భావితరాల భవిష్యత్తుకు రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలో చేరాలని వైసీపీ నేతలకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి వైసీపీకి చెందిన ఇంకొల్లుకు ఎంపీటీసీ షేక్ అయిషా బుడే ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పునర్ నిర్మాణానికి యువత వైసిపి నేతలు తెలుగుదేశం పార్టీ లోకి రావాలని పిలుపునిచ్చారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అధోగతి పాలైయ్యిందన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమన్నారు.చంద్రన్న ముందు చూపు విజయంతోనే రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయన్నారు.

ఇంకొల్లు..........

షేక్ ఆయషా బుడే (ఎంపీటీసీ ) ఆధ్వర్యంలో ముస్లిం యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు వారిలో షేక్ ఖాజావలి,షేక్ మెహరుదీన్, ఫౌంద్రి సుభాని, షేక్ బాజీ, షేక్ వెంకీ, హైదర్ వలీ, షేక్ నిజర్వుదీన్, షేక్ సద్దాం, షేక్ షాహిద్, షేక్ సుభాని, షేక్ అరిపుల్ల, షేక్ బుడే తదితరులు ఉన్నారు.

కృష్ణానగర్‌కు చెందిన 10 కుటుంబాలు చేరిక...

ఇంకొల్లు కృష్ణానగర్‌కు చెందిన 10 కాపు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు వారిలో నందిగంటి నాగేశ్వరరావు నందిగంటి దత్తాత్రేయ నందిగంటి రవీంద్రబాబు నందిగంటి వెంకట్ నారాయణ పసుపులేటి బాలకృష్ణ పసుపులేటి మల్లేశ్వరరావు పసుపులేటి మాధవరావు పసుపులేటి ప్రసాదు.

చెరుకూరు..

షేక్ కాలేషా, షేక్ సలాం, పుల్లా కాలేషా, షేక్ జుబేర, షేక్ షాజహాన్, షేక్ ఖాసింబుడే, షేక్ బాజీ, షేక్ దస్తగిరి, షేక్ కరీముల్లా, షేక్ సుభాని

గర్నెపూడి....

అల్లడి సునీల్, అల్లడి పెద్దబాబు, అల్లడి సుధీర్,పెద్దపల్లి వినయ్, పెద్దపల్లి సామ్సన్, పాప బత్తిన సురేష్, పాముల సంతోష్, పాముల సత్య, అల్లడి బుజ్జి బాబు తదితరులు చేరారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం రమణీయం

త్రిపురాంతకం,మేజర్ న్యూస్. త్రిపురాంతకం మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో అన్ని గ్రామాల్లోనూ శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణ మహొత్స ం మేళ తాళాల మధ్య వైభవంగా జరిగింది. ప్రధానంగా దేశంలోనే చెప్పుకోదని విధంగా ఈ శ్రీరామనవమిని ప్రతి గ్రామంలో రామాలయం వద్ద చలువ పందిర్లు భక్తివేసి భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయం సముదాయంలో ఈ కళ్యాణ మహొత్సవాన్ని ఘనంగా



నిర్వహించారు అందుకు గ్రామస్తులంతా ఐక్యత భావంతో సీతమ్మ వారి వైపు నుండి ఒకరు శ్రీరాముని వైపు నుండి మరొకరు తలంబ్రాలు స్వామివారికి పట్టు వస్త్రములు సమర్పించి కళ్యాణ మహొత్సవాన్ని వేద పండితులతో మేళ తాళాల మధ్య వైభవంగా నిర్వహించారు అనంతరం స్వామివారి కల్యాణం తిలకించవలసిన భక్తులకు ప్రసాదంగా వడపప్పు పానకాన్ని భక్తులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాలను ఆయా గ్రామాల ప్రజలతోపాటు విశ్వహిందూ పరిషత్తు వారు కూడా మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఆధ్మాత్మిక భావాలు నింపడం అభినందనీయం

చీరాల, మేజర్ న్యూస్: ప్రజలలో ఆధ్యాత్మిక భావాలను నింపడం అభినందనీయమని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య ప్రశంసించారు. స్థానిక కొత్తపేట బైపాప్ రోడ్డు పక్కన ఉన్న పార్టీ కార్యాలయంలో బుధవారం టీవీ-5 హిందూ ధర్మం శోభకృత నామ సంవత్సర పంచాగాన్ని ఎంఎం కొండయ్య మరియు సజ్జా హేమలత చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎంఎం కొండయ్య, సజ్జా



హేమలత మాట్లాడుతూ నిర్భయంగా, నిక్కచ్చుగా సమాచాన్ని ప్రజలకు అందజేయడంలో టీవీ-5 చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో యువనేత గౌరీ అమర్నాథ్, ఎంఆర్ఎఫ్ రమేష్ తదితర నాయకులున్నారు.

## టిడిపిలోకి నాయుడువారిపాలెం సర్పంచ్ సీత మహాలక్ష్మి





కారంచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాయుడువారిపాలెం గ్రామ వైసిపి సర్పంచ్ గుమ్మడి సీతామాలక్ష్మి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆమెతోపాటు వందలాదిమంది తెలుగుదేశం పార్టీ తీర్థం వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుమ్మడి రామ్మోహన్ రావు, నాయుడు సుబ్బారావు, జరుగుల జయప్రకాష్, రాధా లక్ష్మీ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో మరణించిన పులి మధుబాబు

**- నివాళులర్పించిన కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ వలి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని 7వ వార్డుకు చెందిన పులి మధుబాబు, గిద్దలూరు సాయిబాబా గుడి దగ్గర పూల కొట్టు వ్యాపారి, ఒంగో లు రిమ్స్ హాస్పి టల్ నందు అనారోగ్య కారణం చేత మృతి చెందారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ



రాలని గిద్దలూరు కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి దేవుణ్ణి ప్రార్థించారు. గురువారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు చేస్తారు.

## ప్రణాళికతో విజయం సాధిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి విజయాన్ని ప్రణాళిక బద్దతతో సాధించుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య పిలుపు నిచ్చారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న పార్టీ కార్యాలయంలో బుధవారం కూటమి నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఎంఎం కొండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య సజ్జా హేమలత, నాతాని ఉమామహేశ్వరరావుతో కలిసి రాబోయే ఎన్నికల్లో వ్యూహారచన గురించి నాయకులు మరియు కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌతారపు జనార్ధనరావు, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, బొగ్గుల పార్ధసార్ధి, ఎంఆర్ఎఫ్ రమేష్, గూడూరు శివరాం ప్రసాద్, సాయితేజ, మువ్వల వెంకటరమణారావు, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదాతోనే నవ్యాంధ్రకు న్యాయం

**- ఉప్పుగుండూరుకు చేరిన జన చైతన్య యాత్రలో విమలక్కత**



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హెూదా తోనే నవ్యాంధ్రకు తగిన న్యాయం జరుగుతుందని అరుణోదయ సాంస్కృతిక సంఘం గౌరవ అధ్యక్షురాలు విమలక్క డిమాండ్ చేశారు. నవ్యాంధ్రకు ప్రత్యేక హెూదా ప్రకటించాలని ప్రజా ఎజెండాను చాటుతూ నెల్లూరు నుండి శ్రీకాకుళం వరకు కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర బుధవారం ఉప్పుగుండూరు చేరుకుంది. లైబ్రరీ సెంటర్లోని కామ్రేడ్ మాదాసు కృష్ణమూర్తి విగ్రహానికి విమలక్కతో పాటు కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కరీం, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ణాకుల వీరాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ 21 రోజులు పాటు సాగే జనచైతన్య యాత్రలో కండలేరు ముంపు గ్రామాలు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాలు, దళితుల హత్యాకాండ జరిగిన కారంచేడు ,చుండూరు సందర్శనతో పాటు విశాఖ ఉక్కు కార్మికులకు సంఘీభావం తెలపడం జరుగుతుందన్నారు. పాలకులు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి నవ్యాంధ్రకు ప్రత్యేక హెూదాను తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తొలుత అరుణోదయ సాంస్కృతిక సంఘం సభ్యులు కళాజాత ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం( స్త్రీ విముక్తి) నాయకులు గంగా భవాని, భాస్కర్, రమేష్, పెంచలన్న, అరుణోదయ రాష్ట్ర నాయకురాలు మల్సూర్, డక్కలి కృష్ణా, సుధాకర్, రమేష్, ఆయన బృందం లింగన్న, రామన్న, అరుంధతి, రాజి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మన్నం ప్రసన్న రాజు

**- నియామక పత్రాన్ని అందజేసిన ఈదా, బీఆర్ గౌస్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మన్నం ప్రసన్న రాజు నియమితులైయ్యారు. బుధవారం ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో మన్నం ప్రసన్న రాజుకు జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి చేతుల మీదగా నియామకపత్రాన్ని అందచేశారు. గతంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జాంట్ సెక్రటరీగా, ఒంగోలు టౌన్ ఎస్సీ సెల్ ప్రసిడెంట్‌గా ఒంగోలు సిటీ అధికార ప్రతినిధిగా, ప్రస్తుతం కొండేపి నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యునిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించిందని ఈదా తెలియజేశారు. ఒంగోలు అసంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీఆర్ గౌస్ మాట్లాడుతూ జిల్లాలో అన్నీ వర్గాల వ్యక్తులతో అపారమైన పరిచయం ఉన్న ప్రసన్న రాజుకు ఈ పదవీ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఇంచార్జి మస్తాన్ వల్లి, తులసి రెడ్డి, పిసీసీ అధ్యక్షులు షర్మిల రెడ్డి, సిలివెళ్ల ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రసిడెంట్ ఉద్దండి మల్లికార్జున రావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, టౌన్ మహిళా అధ్యక్షులు రాలు తిరుమల శెట్టి సౌమ్య, ఆంధ్రప్రదేశ్ మైనార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కరీం పి. బ్రహ్మయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## రాజకీయ నేతలతో ఆర్వో సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్ :తహసిల్దార్ కార్యాలయంలో గిద్దలూరు నియోజవర్గ ఎన్నికల అధికారి డి.నాగజ్యోతి ఆధ్వర్యంలో రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 18 నుండి 25 వరకు జరుగు నామినేషన్లు గురించి ఎన్నికల అధికారి ఎన్నికల నామినేషన్, లా అండ్ ఆర్డర్ సంబంధించిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, బెస్తవారిపేట,కంభం తహసీల్దార్లు, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్, గిద్దలూరు సీఐ పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపితో పొత్తు పెట్టుకోవడాన్ని జీర్ణించుకోలేకపోయా

**టిడిపి సభ్యత్వానికి పార్టీ పదవికి రాజీనామా**

**టిడిపి మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రెండు మూడు రోజుల్లో ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం మతతత్వ బిజెపితో తెలుగుదేశంపార్టీ పొత్తు పెట్టుకోవడానికి జీర్ణించుకోలేక పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా తెలిపారు. స్థానిక హెూటల్ కేబి కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగిన పాత్రికేయులు సమావేశంలో కరీముల్లా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పాలు పార్టీల్లో వివిధ హెూదాలలో ఉద్యమాలు నిర్వహించానన్నారు. 2005 నుంచి ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం పాటు పడినట్లు తెలిపారు. 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీలో చేరానన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పాటు పడుతుందని భావించి పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నానని తెలిపారు. టిడిపి హయాంలో నాలుగున్నర ఏళ్ల కాలంలో ఒక్క మైనారిటీ ఎమ్మెల్యేకు కూడా మంత్రి పదవి దక్కలేదన్నారు. 2019 ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి హటావో దేశ్ బచావో నినాదంతో నిరసన తెలియజేశారన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ నల్ల బెలూన్ ఎగురవేసిన విషయాన్నీ గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ జనసేనతో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని, తరువాత పరిణామాల నేపథ్యంలో మతతత్వ బిజెపితో పొత్తు పెట్టుకోవడానికి జీర్ణించుకోలేకపోయానన్నారు. పొత్తు విషయాన్ని జీర్ణించుకోలేక అనేక నిద్రలేని రాత్రులు గడిపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి కండువాను తన భుజంపై మోయడాన్ని ఇష్టం లేకనే తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మైనారిటీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చంద్రబాబు నాయుడు తన రాజకీయ అవసరాల కోసం బిజెపితో జతకట్టారని, రాష్ట్ర అభివృద్ధి క్రైస్తవులు మైనారిటీల సంక్షే మా అని పట్టించుకునే స్థితిలో లేరన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ విధానాలతో ముందుకు సాగుతుందని ముస్లింలను ఊచ కోత కోయటం బాబ్రీ మసీదు పునాదులపై రామ మందిరం నిర్మించుకున్నారని విమర్శించారు. ముస్లిం సమాజానికి హాని కలిగించే సీఏఏ ఎన్ఆర్సి వంటి చట్టాలను తీసుకొచ్చిన బిజెపితో కలిసి పనిచేసే అవసరం తనకు లేదన్నారు గత 15 సంవత్సరాలుగా తన వెన్నంటి ఉండి అన్ని విధాలా ప్రోత్సహించిన ముస్లిం నాయకులు మత పెద్దలు కార్యకర్తలకు కరిముల్లా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తన శ్రేయోభి లాషులు ఆత్మబంధువులు ముస్లిం పెద్దలతో చర్చించి రెండు మూడు రోజుల్లో తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని కరీముల్లా తెలియజేశారు.

# దేవరంపాడు, హరిజనవాడ గ్రామాల్లో టిడిపి ఎన్నికల ప్రచారం





ఒంగోలు, మేజర్‌న్యూస్:ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు మండలం - దేవరంపాడు, హరిజనవాడ గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో లిఎమ్మేల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సతీమణి దామచర్ల నాగ సత్యలతమ్మ, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం చేశారు.



# డా. కామేపల్లి చంద్రశేఖర్‌ను కలిసిన రాయపాటి జగదీష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ వైద్య నిపుణులు కామేపల్లి చంద్రశేఖరరావును విద్యార్థి యువజన సంఘాల ఉద్యమ నేత, ఒంగోలు స్వతంత్ర ఎంపీ అభ్యర్థి రాయపాటి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులోని వెంకట రమణ వైద్యశాలలో కలిసి మద్దతును కోరారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని, సమైక్యాంధ్ర ప్రత్యేకహెూదా ఉద్యమాలు చేసి ప్రకాశం జిల్లా రామాయపట్నం పోర్ట్ ట్రిబుల్ ఐటీ యూనివర్సిటీ కోసం పోరాటం చేసి సాధించిన రాయపాటి జగదీష్‌కి ప్రకాశం జిల్లా ప్రజలు అండగా ఉండాలని ఆదరించి గెలిపించాలని సూచించారు.

